ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
ఆదివారం 13, జూలై 2025 16 పేజీలు

# భద్రాద్రి వారధికి 60 వసంతాలు..



- ఐదు రాష్ట్రాలకు అనుసంధానం
- కోట్ల వాహనాలను మోస్తూ గోదావరిని దాటించిన వైనం
- సాక్ష్యాత్ రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- నేటికి 60 వసంతాలు పూర్తి చేసుకున్న భద్రాచలం వారధి

2 లో..



భద్రాచలం, ప్రభాతవార్త :
దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించాలంటే ఆ వంతెనను ద్వారా రావాల్సిందే...! గోదావరి అందాలను చూపిస్తూ ...! ఎన్నో కోట్ల వాహనాలను మోస్తూ ...! భద్రాద్రి రామయ్య దర్శనానికి భక్తులకు సౌకర్యం కల్పించిన వారధి నేడు 60 వసంతాలు పూర్తి చేసుకుంది...! ఆనాడే సాక్ష్యాత్తు రాష్ట్రపతి చేతులమీదుగా ప్రారంభించబడింది...! వారధి నిర్మాణం 1959లో జరిగిన ఒక విషాధకరఘటనతో ముడిపడి ఉంది...!



# ఉధృతంగా ప్రవహిస్తున్న గోదారి

2వ పేజీలో...

- మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో ప్రవాహం - నేడు తగ్గుముఖం పట్టే అవకాశం - మరలా వచ్చే వారమే గోదావరి పెరుగుతుందని అంచనా
- ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికార యంత్రాంగం - రంగంలోకి దిగిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందం
- పలు చోట్ల పోలీసుల నిషేధ ఆజ్ఞలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువన కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టులన్ని నిండడంతో వదిలిన వరద నీరు భద్రాద్రి చేరుతుంది. కాళేశ్వరం వద్ద 6లక్షల క్యూసెక్కులు, ప్రాణహిత నది నుంచి ఔట్‌ఫ్లో పెరుగుతూ 7 లక్షల క్యూసెక్కులు,సమ్మక్క బ్యారేజీ నుంచి ఇంద్రావతితో సహా మరో 8 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువ ప్రాంతానికి విడుదల చేయగా ఈ వరద తాకిడి శుక్రవారం నుంచి భద్రాచలం చేరింది.

# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం..

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతులు లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలి...
- గోద్రెజ్ ఆగ్రో వెట్ మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ ప్రారభం
- పాల్గొన్న వ్యవసాయ మంత్రి తుమ్మల, కలెక్టర్ అనుదీప్, ఎమ్మెల్యే రాందాస్ నాయక్..

2వ పేజీలో...



# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

- అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే లక్ష్యం
- ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు - చెక్కుల పంపిణీలో ఎంపీ రేణుకా చౌదరి

కొత్తగూడెం, జూలై 12 – ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రంలోని శనివారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి రేణుక చౌదరి హాజరై య్యారు.



16వ పేజీలో...

# 'ఇందిరమ్మ' పేరుతో బహిరంగ దందా..!!?

- ఇరిగేషన్ శాఖలో అంతా 'మామూలే...??'
- ఉద్యోగం కూసుమంచిలో..!
- ఉండేది ఖమ్మం జిల్లాకేంద్రంలో..!
- చెరువులన్నీ లోయలుగా మారుతున్న వైనం
- కాసులకు కక్కుర్తిపడే కన్నెత్తి చూడట్లేదా..?
- చుట్టపుచూపుగా వచ్చిపోతున్న డీఈ, ఏఈలు
- లస్కర్‌లే ఉన్నతాధికారులు, పర్యవేక్షకులా..!



2వ పేజీలో...

# మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ

2లో

రెండు రోజులలో 45 మంది లొంగుబాటు
సుక్మా జిల్లాలో 23 మంది లొంగుబాటు






ఎస్పీ ఎదుట మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు దళ సభ్యులు లొంగుబాటు 16లో



# భద్రాద్రి వారధికి 60 వసంతాలు

## ఐదు రాష్ట్రాలకు అనుసంధానం
## కోట్ల వాహనాలను మోస్తూ గోదావరిని దాటించిన వైనం
## సాక్ష్యాత్ రాష్ట్రపతి చేతులమీదుగా ప్రారంభోత్సవం
## నేటికి 60 వసంతాలు పూర్తి చేసుకున్న భద్రాచలం వారధి

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రి రామయ్య దర్శనం ఒకప్పుడు ఎంతో కష్టం. గోదావరిలో పడవ ప్రయాణం చేస్తేనే రామయ్యను చూడడం సాధ్యమయ్యే పరిస్థితి. ఓ సారి జరిగిన పడవ ప్రమాదం భద్రాద్రి రూపురేఖలనే మార్చేసింది. ఒకేసారి సుమారు 150మంది చనిపోవడంతో సర్కారు అప్రమత్తమైంది. అక్కడ ఓ భారీ వంతెన నిర్మించింది.ఆ వంతెన నిర్మించి 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభాతవార్త ప్రత్యేక కథనం ...

### 60 యేండ్లు పూర్తి చేసుకున్న భద్రాచలం వంతెన

భద్రాచలానికి గతంలో వాహన రాకపోకలు ఉండేవికావు. ఏటా శ్రీరామనవమి ముక్కోటి ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు భద్రాచలం గోదావరి అవతల ఒడ్డున గల బూర్గంపాడు మండలం గుమ్మూరు నుంచి కాలినడకన గోదావరి నది వరకు వచ్చి అక్కడినుంచి పడవలో ప్రయాణించేవారు. అప్పుడే భద్రాచలం పుణ్యక్షేత్ర దర్శనం సాధ్యమయ్యేది.

### విషాధకరఘటనతో వంతెన నిర్మాణానికి శ్రీకారం...

1959వ సంవత్సరంలో శ్రీరామనవమి ఉత్సవాలకు భక్తులు రెండు పడవలను జాయింట్ చేసి గోదావరి నదిపై భద్రాచలం వైపు వస్తుండగా మునిగిపోయాయి. ఆ ఘటనలో సుమారు 150 మంది నదిలో మునిగి చనిపోయారు. అప్పటి ప్రభుత్వం స్పందించి భద్రాచలం గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఆనాటి ముఖ్యమంత్రి నీలం



సంజీవరెడ్డి గోదావరి నది వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి నిర్మించేందుకు 1959 నుంచి 1965 వరకు ఆరేళ్ల సమయం పట్టింది.

### రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభోత్సవం

జూలై 13, 1965లో అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ వంతెనకు ప్రారంభోత్సవం చేశారు. ఫలితంగా భద్రాచలం పుణ్యక్షేత్రానికి వాహన రాకపోకలు మొదలయ్యాయి. జూలై 13, 2025 నాటికి ఆ వారధి 60 ఏళ్ల పూర్తి చేసుకుంది.

### కొత్త వంతెన నిర్మాణంతో తగ్గిన భారం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ వంటి ఐదు రాష్ట్రాల ప్రయాణించే వారధిపై భారం తగ్గించేందుకు నూతన వారధి నిర్మాణం పూర్తి అయ్యింది. భద్రాచలం నుంచి సారపాక వెళ్ళేందుకు పాత బ్రిడ్జిపై రాకపోకలు సాగుతుండగా... సారపాక నుంచి భద్రాచలం వచ్చేందుకు నూతన వంతెనపై రాకపోకలు సాగుతున్నాయి. ఈ తరుణంలో పాత బ్రిడ్జిపై సగభారం తగ్గింది. ఎంతోమందిని మోసి రామయ్య దర్శనానికి, గమ్యస్థానాలకు చేర్చడానికి దోహదపడిన వారధి 60 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువన కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టులన్నీ నిండడంతో వదిలిన వరద నీరు భద్రాద్రి చేరుతుంది. కాళేశ్వరం వద్ద 6లక్షల క్యూసెక్కులు, ప్రాణహిత నది నుంచి ఔట్‌ఫ్లో పెరుగుతూ 7 లక్షల క్యూసెక్కులు,సమ్మక్క బ్యారేజీ నుంచి ఇంద్రావతితో సహా మరో 8 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరి దిగువ ప్రాంతానికి విడుదల చేయగా ఈ వరద తాకిడి శుక్రవారం నుంచి భద్రాచలం చేరింది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో 38.80 అడుగుల గోదావరి, శనివారం ఉదయం 6 గంటలకు 40.40 అడుగులకు చేరింది. 8 గంటలకు 40.80 అడుగులకు, 10 గంటలకు 41.10 అడుగులకు, 12 గంటలకు 40.30 అడుగులకు చేరి 8,61,662 క్యూసెక్కుల వరద నీరు భద్రాచలం వద్ద నుంచి దిగువ ప్రాంతానికి వెళ్ళింది. సాయంత్రం 4 గంటల వరకు ఇదే నీటి ప్రవాహంతో సాగిన వరద నీరు అనంతరం క్రమేపీ తగ్గుతూ వచ్చింది. సాయంత్రం 6 గంటల నుంచి 41.20 అడుగులకు చేరుకోగా 7గంటలకు 41 అడుగులకు చేరింది. అదేవిధంగా రాత్రి 8 గంటల సమయానికి 40.90 అడుగుల ఎత్తులో 8,42,825 క్యూసెక్కుల వరద నీరు దిగువ ప్రాంతానికి పయనమవుతుంది. కాగా ఎగువ ప్రాంతాన వరద నీరు రావడం నిలకడగా ఉండడంతో మరో రెండు అడుగులు తగ్గి స్థబ్దతగా ప్రవాహం ఉంటుందని సీడబ్ల్యూసీ అధికారులు అంచనాకు వస్తున్నారు. కాగా ఈ నెల 18వ తేదీన వర్షాల సూచన ఉందని వాతావరణ శాఖ వెలువరించడంతో అప్పుడు మరలా గోదావరి పెరిగే అవకాశం ఉందని, ఈ వారంలో పెరిగే అవకాశం ఉండదని తెలియజేస్తున్నారు. కాగా గోదావరి ఒక్కసారిగా



పెరుగుతుండడంతో నది పరివాహక ప్రాంత ప్రజలు బెంబేలెత్తిపోయారు. కొంతమంది గోదావరి ఉపద్రవం రాత్రికి రాత్రి ముంచుకొస్తుందోమోనని నిద్రాహారాలు మాని జాగరం ఉన్నారు. అధికార యంత్రాంగం సైతం గోదావరి కరకట్టకు ఉన్న స్లూయిస్‌లను పటిష్ట పరిచారు. కావాల్సినన్ని ఇసుకబస్తాలను సైతం సిద్ధం చేశారు. పరివాహక ప్రాంత ప్రజలకు ధైర్యం చెప్పున్నారు. కాగా ఇప్పటికే 8 పునరావాస కేంద్రాలను సైతం సిద్ధం చేశారు. అనూహ్యంగా విపత్కర పరిస్థితులు ఏర్పడితే రక్షించేందుకు 30 మందితో కూడిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందం సైతం భద్రాచలం చేరుకుంది. గోదావరి వరదకు అధికంగా ప్రభావితమయ్యే అయ్యప్పకాలనీ, అశోక్‌నగర్‌కాలనీ, సుభాష్‌నగర్ కాలనీ ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. కొంతమందిని మిట్ట ప్రదేశాలకు తరలించారు. కాగా గోదావరి నది పెరుగుతున్న దృష్ట్యా నదీ అందాలను చూడడానికి వస్తున్న సందర్శకులు అత్యుత్సాహంతో గోదావరి నదీ వద్దకు వెళ్ళి సెల్ఫీలు దిగుతున్నారనే సమాచారంతో పోలీసులు అనునిత్యం పహారా కాస్తున్నారు. కేవలం భక్తులను మాత్రమే బాతింగ్ గార్ట్ వద్దకు అనుమతిస్తున్నారు. స్థానికులు, సందర్శకులు కరకట్ట ప్రదేశానికి రావద్దని నిషేధ ఆజ్ఞలు విధించారు.

# 'ఇందిరమ్మ' పేరుతో బహిరంగ దందా..!!?

కూసుమంచి, జులై 4 (ప్రభాతవార్త) : ఇరిగేషన్ అధికారుల అడ్రస్ ఎక్కడో తెలియని పరిస్థితి కూసుమంచి మండలంలో దాపురించింది..! మీ అడ్రస్ చెప్పండి ప్లీజ్ అంటూ అడగాల్సి వస్తుందని మండల ప్రజలు వేడుకుంటున్నారు. ఉద్యోగం కూసుమంచి మండలంలో చేసుకుంటూ ఇరిగేషన్ అధికారులు మాత్రం ఖమ్మం జిల్లా కేంద్రంలో మకాం వేసి, మండలవ్యాప్తంగా చెరువులు, కుంటలను లస్కర్ లకు అప్పగించి నిద్రమత్తులో ఊగిసలాడుతూన్నారు. దీంతో మెలుకువతో ఉన్న అక్రమార్కులు మాత్రం అధికారుల నిద్రావస్థను ఆసరాగా చేసుకుని అందినకాడికి దండుకుంటున్నారు. మంత్రి పర్యటన ఉంటే తప్ప కంటికి కూడా కనిపించరు... కనీసం ఫోన్ ఎత్తరనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇంత నిద్రమత్తులో ఉన్న అధికారులు ఇక చెరువులకు రక్షణ ఎలా కల్పిస్తారు..? చెరువుల నుండి నిరంతరాయంగా నల్లమట్టి, గ్రావెల్ అక్రమంగా తరలిస్తుంటే ఆపేదెవరు..? అడ్డుకునేది ఎవరు...? కుంటలు, చెరువులు కబ్జా కాకుండా ఎవరు చూస్తారు...? అంటూ మండల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టితోలకాలను అడ్డుకునేది ఎవరు...?ఇందిరమ్మ ఇండ్ల పేరుతో చెరువులు, కుంటలు లోయలుగా మారుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువునుంచి కానీ, కుంటనుంచి కానీ తట్టెడు మట్టి తరలించాలన్నా సంబంధిత అధికారులు అనుమతి ఇస్తేనే తరలించాలి. అలాంటిది కూసుమంచి మండలంలో ఏ గ్రామంలో చూసినా అధికారులంతా 'మామూలు'గా వదిలేస్తారనే వాదన బలంగా వినిపిస్తుంది.లస్కర్లపై ఆధారపడితే అసలుకే మోసం..కూసమంచి మండలంలోని గ్రామాలలో ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న లస్కర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. గ్రామాలలో చెరువులు, కుంటల రక్షణ బాధ్యత చూడాల్సిన వీరే..కంచే చేనుమేస్తే కాపేమి సేయు అన్న చందంగా స్థానికంగా రాజ్యమేలుతున్నారు. జిల్లా అధికారులకు తప్పుడు సమాచారం అందిస్తూ, అందినకాడికి దండుకుంటూ అక్రమార్కులకు సహకరిస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి.ఇష్టారాజ్యంగా విధుల నిర్వహణ..కూసుమంచి మండలంలో ఇరిగేషన్ శాఖలో డీఈ, ఇద్దరు ఏఈలతో సహా ముగ్గురు అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారు. కూసుమంచి మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన ఉంటే తప్ప డీఈ మండలంలో కనిపించదని నానుడి. ఇక ఏఈల పరిస్థితి అసలు పట్టించుకునే నాథుడే లేడు. వారిని అడిగే వారే లేరంటే అతిశయోక్తికాదు. వీరంతా లస్కర్ లకు సర్వాధికారాలు అప్పగించి మొత్తం శాఖనే నీరుగార్చేందుకు కంకణం కట్టుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మంత్రి పొంగులేటి అనేక సార్లు సమావేశాలలో అధికారులు అలసత్వం వహించొద్దని చెప్పినా పెడచెవిన పెడుతూ తమపని తాము కానిస్తున్నారని, ఇప్పటికైనా అలసత్వం వీడి మండలంలోని చెరువు, కుంటలు లోయలుగా మారకుండా కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇందిమరమ్మ ఇండ్ల పేరుతో మండలవ్యాప్తంగా చెరువులు, కుంటలలో మట్టి జోరుగా తరలిస్తున్న విషయంపై డీఈ రత్నకుమారిని, ఏఈ కోటేశ్వరరావు, మరొక ఏఈ శేఖర్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా ముగ్గురు కూడా ఫోన్ ఎత్తలేదు.



# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం..

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
## రైతులు లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలి...
## గోద్రెజ్ ఆగ్రో వెట్ మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ ప్రారభం
## పాల్గొన్న వ్యవసాయ మంత్రి తుమ్మల,
## కలెక్టర్ అనుదీప్, ఎమ్మెల్యే రాందాస్ నాయక్..

**కొణిజర్ల జూలై 12 (ప్రభాత వార్త):** రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని, అధిక దిగుబడులు వచ్చే లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలని తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో గోద్రెజ్ ఆగ్రో వెట్ మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌ను తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే,రాందాస్ నాయక్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన రైతు సదస్సులో రాష్ట్ర మంత్రి తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, అధిక దిగుబడిలో వచ్చే లాభ సాటి వ్యవసాయం సాగుపై దృష్టి సారించాలని, అందులో భాగంగా తెలంగాణాలో పామాయిల్ సాగు ఎంతో లాభదాయకంగా ఉంటుందని,రైతులు సద్వినియోగం చేసుకోవాల ని కోరారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల వరకు పామ్ ఆయిల్ సాగు చేయవచ్చని,ఇతర పంటల సాగు కంటే,పామ్ ఆయిల్ సాగు ద్వారా రైతులకు అధిక దిగుబడులను వస్తుందని అన్నారు. కొనిజర్ల మండలంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఫ్యాక్టరీని పూర్తి చేసి రైతులకు ఉపయోగపడే విధంగా కంపెనీ యాజమాన్యం కృషి చేయాలని ఆదేశించారు. పామాయిల్ సాగు చేసే రైతులకు రహదారులు సైతం నిర్మిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని, రైతులు సంక్షేమం కోసమే 1.5 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని,రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు.సాగర్ ఆయకట్ట పరిధిలో సాగు చేసిన వరి పంటలకు ప్రస్తుతం సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ ద్వారా సాగునీరు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, గోద్రెజ్ కంపెనీ మేనేజర్ వెంకటేశ్వరరావు, పలువురు కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు, సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ

## -రెండు రోజులలో 45 మంది లొంగుబాటు
## - సుక్మా జిల్లాలో 23 మంది లొంగుబాటు

**చర్ల, జూలై 12 ( ప్రభాతవార్త ) :** చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటికే వరుస ఎన్ కౌంటర్లు, అరెస్ట్ లు, లొంగుబాటులతో సతమతమవుతున్న మావోయిస్టులకు మరో చేదువార్త అనే చెప్పాలి. గురువారం సుక్మా జిల్లా పోలీసులు ఆరుగురు మావోయిస్టులను అరెస్ట్ చేయగా రెండు రోజుల వ్యవధిలో 45 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. శుక్రవారం నారాయణ్ పూర్ జిల్లా ఎస్ పీ రాబిన్ సన్ గుడియ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోగా, శనివారం సుక్మా జిల్లా ఎస్ పి కిరణ్ చౌహాన్ ఎదుట 23 మంది మావోలు లొంగి పోయారు. శుక్రవారం లొంగిపోయిన వారిలో కుతుల్ ఏరియా కమిటీ కి చెందిన 8 మంది మహిళా మావోయిస్టులు సహా 14 మంది పురుషు లు ఉన్నారు. వీరిలో కుతుల్ ఏరియా కమిటీ కమాండర్ సుక్ లాల్ కూడా ఉన్నారు. వీరిపై 37 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. శనివారం సుక్మా లో లొంగిపోయిన వారిలో 9 మంది మహిళలు, 14 మంది పురుషులు ఉన్నారు. వీరిపై కోటి 18 లక్షల రివార్డ్ ఉంది. లొంగిపోయిన వారిలో 9 మంది ముఖ్య నేతలు ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. సుక్మా జిల్లా మాజీ కలెక్టర్ అలెక్స్ పాల్ ను కిడ్నాప్ చేసిన ఘటనలో ప్రముఖ పాత్ర వహించిన లోకేష్ కూడా ఉండటం విశేషం. మావోయిస్టు అగ్ర నాయకులు వరసగా లొంగిపోతుండటం ఆ పార్టీ కి కోలుకోలేని దెబ్బగా పోలీసులు బావిస్తున్నారు. తీవ్ర నిర్బంధ పరిస్థితుల నేపథ్యంలో ఈ నెల 27 వ తేదీ నుండి ఆగస్ట్ 3 వ తేదీ వరకు మావోయిస్టు అమరుల సంస్మరణ వారోత్సవాలకు సంసిద్ధమవుతున్న వేళ లొంగుబాట్లు అరెస్ట్ లు జరుగుతుండటం మావోయిస్టులను కలవరపాటుకు గురిచేస్తుంది.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అదనపు హాల్ ప్రారంభించిన మంత్రులు

జూలై 12 ప్రభాతవార్త తిప్పర్తి

తిప్పర్తి మండల కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో అదనపు హాలు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సినిమా ఫోటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కలిసి శనివారం ప్రారంభించారు మంత్రి మాట్లాడుతూ ప్రాథమిక వైద్య సదుపాయాలు విస్తరణ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్యం సేవలు అందించాలని ప్రభుత్వ లక్ష ్యం అని అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం. బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్. కలెక్టర్ ఇలా త్రిపాఠి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పాల్గొన్నారు అంతకుముందు మంత్రులు రాకతో అద్దంకి నార్కపల్లి బైపాస్ నుండి స్వాగతం పలుకుతూ తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్ ఆధ్వర్యంలోభారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్. పాశం రామ్ రెడ్డి. డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి. చింతకుంట్ల రవీందర్ రెడ్డి. ముత్తినేని శ్యాంసుందర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి. పాదురి శ్రీనివాస్ రెడ్డి. ఉట్కూరి సందీప్ రెడ్డి. వెంకట్రాంరెడ్డి. పల్లె



ఎల్లయ్య. రొట్టెల రమేష్. జాకెటి మోష. అంబేద్కర్. ఎల్లంల సతీష్ రెడ్డి. నాగేశ్వరరావు. కోన వెంకన్న. బత్తిని మట్టయ్య. పుల్లభట్ల ప్రవీణ్ కుమార్. నలప రాజు శ్రీనివాస్ .మర్రి యాదయ్య. కొండల్. పిచ్చిరెడ్డి. వివిధ గ్రామాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# నేత్రదానం పై అవగాహన పెంచుకోవాలి

## నేత్రదాన అవగాహన కెనోపిని ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్ రెడి



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12** ప్రతి ఒక్కరూ నేత్రదానం పై అవగాహన పెంచుకోవాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం బోయవాడ లోని పెన్షనర్స్ సామాజిక సేవ సదన్ లో రాష్ట్ర అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్ రెడ్డి నేత్రదాన అవగాహన కెనోపిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో కార్నియా అంధత్వం తో బాధపడుతున్న వారు 13 లక్షల మంది ఉన్నారని వీరందరికీ కంటి చూపు రావాలంటే మరణానంతర నేత్రదానం ఒక్కటే పరిష్కారమని, నేత్రదానానికి దాత యొక్క వయస్సు, కంటి ఆపరేషన్లు, కంటిచూపుతో సంబంధం లేదని, అందుకే మన చుట్టుపక్కల ఎవరైనా స్వర్గస్తులయితే వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించవలెనని, ఒకవేళ పార్థివదేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు నుండి నలుగురు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించవచ్చని అందుకు వారి కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల 9948143299 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని తెలిపారు. కెనోపి ప్రదర్శన ద్వారా, తెలుగు పాంప్లెట్ అందించుట ద్వారా నేత్రదానం గూర్చి వేలాది మందికి అవగాహన కల్పిస్తూ 144 మంది స్వర్గస్తులైన వారి నుండి 288 కార్నియా అను కంటిపొర లను సేకరించి 300 కి పైగా కార్నియల్ అంధులకు కంటిచూపును అందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నల్గొండ, ఐ డొనేషన్ సెంటర్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కె.వి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్ కడిమి, మేనేజర్ డాక్టర్ పుల్లారావు, సభ్యులు డాక్టర్ ప్రనూష, డాక్టర్ నితీష, కోట సరిత, చంద్రశేఖర్ చిరునోముల, బచ్చలకూర జానీ, వేముల సాయికుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ దామర యాదయ్య, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ కొనకంచి విజయకుమార్,జిల్లా అధ్యక్షులు జి వెంకట్ రెడ్డి, కార్యదర్శి శ్రీశైలం, వాసుదేవ్, జిల్లా ప్రచార కార్యదర్శి మందడి శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం

నల్లగొండ, ప్రభాతవార్త జూలై 12 :



రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం చొప్పున రిజర్వేషన్లు కేటాయించాలని తాజా క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించిన సందర్భంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి దేంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు పోతుందని అన్నారు రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమం అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు చేరవేసేందుకు అధికారులు, పార్టీ నాయకులు చేయాలని కోరారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి క్లాక్ టవర్ సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 14న నీలగిరికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుని రాక

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12:** బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా నియమితులైన ఎన్ రామచంద్ర రావు ఈనెల 14 జులై జిల్లా కేంద్రానికి రానున్నట్లు భారతీయ జనతా పార్టీ టూటౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం, పట్టణ ప్రధాన కార్యదర్శులు మంగళపల్లి కిషన్, కటకం శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలకడం కోసం వెంకటేశ్వర కాలనీ దేవస్థానం వద్దకు రాగలరని అక్కడ నుండి ర్యాలీగా పెద్ద గడియారం మీదుగా చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ వరకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త, బిజెపి బూత్ అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు, సీనియర్ నాయకులు, ప్రతి ఒక్కరు తప్పక ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశ పరీక్షకు చివరి తేది జూలై 15

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 12:** డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంఎంబిఎ, ఎంబిఎ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది జూలై 15 అని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మరియు డా. బి. ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డా. బొజ్జ అనిల్ కుమార్ తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఎంబిఎ లోగాని, ఎంబిఎ హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ లో చేరాలంటే ఐసెట్ లోగాని, ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ ప్రరీక్షలోగాని తప్పని సరిగా అర్హత సాధించాలని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ దరఖాస్తు చేయాలంటే డిగ్రీలో 50 శాతం మార్కులు సాధించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ లకు 45 శాతం మర్కులు తప్పనిసరి. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారు అపోలో హాస్పిటల్ , కిమ్స్, దక్కన్ మెడికల్ కాలేజీలోని ఎంబిఎ హాస్పిటల్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ అడ్మిషన్ పొందవచ్చన్నారు. యూనివర్సిటీలోని జనరల్ ఎంబిఎలో చేరాలన్నా ఈ ప్రవేశ పరీక్ష రాయలన్నారు. వివరాల కోసం యూనివర్సిటీ వెబ్ సైట్ ను సంప్రదించాలన్నారు.ఇతర వివరాల కోసం 9985976156 నెంబర్ కు కార్యాలయ పని వేళల్లో ఫోన్ చేయవచ్చని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలు

- ధ్వంసమైన కారు

నేలకొండపల్లి, జూలై 12 ప్రభాతవార్త:



రాజేశ్వరపురం గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలైనాయి. మండ్రాజుపల్లి తండాకు చెందిన పానుబోతు ఉపేందర్, బాబు అనే ఇద్దరు వ్యక్తులు కారులో వస్తుండగా కారు అదుపు తప్పి రోడ్ల ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనటంతో సదరు ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆఇరువురిని వెంటనే వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న నేలకొండపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరుగుతున్నారు.

# ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ నిరసన

ఇల్లందు అర్బన్, జూలై 12,ప్రభాతవార్త:



ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ బస్టాండ్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేసి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్ మాట్లాడుతూ, ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి ప్రభుత్వ రంగంలో ప్రతి శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు భర్తీ చేయాలండి డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యను అభ్యసించి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు గుండాల ఇల్లందు పూసపల్లి బొగ్గు బావులను ప్రారంభించడం ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరుకుతాయని 1/ 70 యాక్ట్ లో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో అమలు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ లో ఐదు కిలోమీటర్ల పరిధి వరకు కలుపుకొని కొంత ల్యాండ్ రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని అన్ని వర్గాల ప్రజలు కల్పిస్తే నూతనంగా ఈ ప్రాంతంలో పరిశ్రమలుకు ఆహ్వానం పలికే విధంగా ప్రభుత్వం ఇల్లందు శాసనసభ్యులు చొరవ చూపాలని, ఇల్లందు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు అయ్యేంతవరకు వచ్చే అసెంబ్లీలో సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చర్చించే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి అనిల్ యాదవ్, నాయకులు ఇమ్రాన్, కాసిం తదితరులు పాల్గొన్నారు

## ఈఎంఆర్ఎస్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం పట్ల హర్షం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం ఈఎంఆర్ఎస్ పాఠశాల విద్యార్థులు ఐదుగురు విద్యార్థినులు, ఏడుగురు విద్యార్థులు నల్గొండ జిల్లా భువనగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి రాక్ క్లైంబింగ్ పోటీలలో పాల్గొన్నారని, వారిలో నలుగురు విద్యార్థినులకు, ముగ్గురు విద్యార్థులకు వారి యొక్క ప్రతిభను విద్యార్థినీ విద్యార్థులు వారు చూపించిన ప్రదర్శన పట్ల పాఠశాల ప్రిన్సిపల్ విజేందర్ సింగ్, వైస్ ప్రిన్సిపల్ నీరజ్ యాదవ్, మిగిలిన ఉపాధ్యాయ బృందమంతా హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు ఇలాంటి క్రీడలలో ఏ విధంగా ఉత్సాహంగా పాల్గొంటారో అదే విధంగా విద్యను అభ్యసించడం పట్ల కూడా అంతే శ్రద్ధ అంతే ఉత్సాహం చూపించి చదువులో కూడా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి క్యాంపులలో పాల్గొనటం మూలంగా జీవితం పట్ల ఒక నిర్దిష్టమైన టార్గెట్ ఏర్పడుతుందని, దానిని సాధించడానికి ఇలాంటి ప్రమాణ సర్టిఫికెట్స్ తమలో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని, తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరోవచ్చని తెలియజేశారు. ఇలాంటి విద్యార్థులు పాఠశాలలో మిగిలిన విద్యార్థులకు ఆదర్శనీయమని కొనియాడారు. ఇదేవిధంగా జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని అభినందించారు.

## ఇల్లందులో జరిగే రాయల చంద్రశేఖర్ వర్ధంతిసభను జయప్రదం చేయండి

**-సీపీఐ(ఎం.ఎల్)మాస్‌లైన్ ప్రజాపంథ**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



జూలై 16న ఇల్లందులో జరిగే సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ కేంద్ర నాయకుడు రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని భద్రాచలంలోని ఆ పార్టీ కార్యాలయంలో నాయకులు శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ... చంద్రశేఖర్ పార్టీ కేంద్ర నాయకుడిగా ఉండి గత సంవత్సరం మరణించారని, ఆయన మరణం భారత కమ్యూనిస్టు విప్లవ ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయాలసాధనకై పార్టీ శ్రేణులు ప్రతినబూనాలని, అందు చేతనే జూలై 16 న ఆయన పనిచేసిన ఇల్లెందులో స్తూపంఆవిష్కరణ, సభ పార్టీ కార్యాలయం వద్ద జరుగుతున్నదని, ఈ సభకు సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ ప్రతీక్ సింగ్ ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి,కట్ట రామ్, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ముద్దా బిక్షం తదితరులు పాల్గొనున్నారని తెలియజేశారు. కావున ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెచ్చెల రంగారెడ్డి,కెచ్చెల కల్పన,సాయన్న, భాస్కర్, రాజు, క్రిష్ణవేణి, షకీర తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14,15,16 తేదీలలో మెగా ఆధార్ క్యాంపు

**-భద్రాచలం ఆర్డీవో కే.దామోదర్‌రావు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ఈనెల 14,15 ,16 తేదీలలో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మెగా ఆధార్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశానుసారం భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు మండలాల ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్నవారు, కొత్త సమాచారం జత చేయాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ ఆధార్ క్యాంపులో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేదీ సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నెంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలతో పాటు ప్రత్యేకంగా ఐదు మరియు 15 సంవత్సరాల వయసు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందని, అలాగే 05 వయసు కల పిల్లల ఆధార్లు తల్లిదండ్రుల పేర్లను జత చేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఆధార్ క్యాంపులకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశామని, మంచినీటి సౌకర్యం మరియు ఎవరైనా అస్వస్థకు గురి అయితే అత్యవసర చికిత్సలు అందించడానికి మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేశామని, అందుకు నాలుగు మండలాల ప్రజలు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపులకు వచ్చి ఆధార్ కార్డులో ఉన్న సమస్యలను నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

## ఈ నెల 14న ఉచిత నేత్రవైద్యపరీక్ష శిబిరం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో వరంగల్ శరత్ మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఈ నెల 14వ తేదీన ఉదయం 10 గంటలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆల్‌పెన్షనర్స్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి కెఎస్ఎల్వి ప్రసాద్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరీక్షలో క్యాటరాక్ట్ కలిగినటువంటి వారిని వారి సొంత వాహనాలలో వరంగల్ తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేసి ఉచిత రవాణా సౌకర్యం, వసతి సౌకర్యం కల్పిస్తారని, ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని, ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి వారి వాహనాలలోనే తీసుకువచ్చి కార్యాలయం వద్ద దించుతారని తెలియజేశారు. పరీక్షలకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు ని తీసుకొని రావాలని కోరారు. ఈ పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,పోలీసులు, జర్నలిస్టులు, మరియు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు కూడా అర్హులేనని, అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో కోశాధికారి డి.కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు సిహెచ్ సుబ్బయ్య చౌదరి, ఎస్.రాజబాబు, టి .శివప్రసాద్, గొర్సా మురళీకృష్ణ, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, పంపన సత్యనారాయణ, మాదిరెడ్డి రామ్మోహనరావు, నాలం సత్యనారాయణ, కొండలరావు, రాంబాబు, చుక్కా రాంబాబు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## ఇసుక లారీలను నియంత్రించండి

**-ఎస్సై రామకృష్ణకు కాంగ్రెస్ నేతల వినతి**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



చర్ల వైపు నుంచి అతివేగంగా భద్రాచలం పట్టణంలోకి ఇరువైపులా వస్తున్న ఇసుక లారీలను నియంత్రించాలని పట్టణ ఎస్సై రామకృష్ణకు కాంగ్రెస్ నాయకులు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇసుక లారీలు వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, దీని కారణంగా ప్రజలు భయాందోళనలోకి గురవుతున్నారని, రోడ్డు పక్కన చర్ల రోడ్డు వైపు వెళ్లే దారిలో శ్రీ నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో గల పిల్లలు ప్రాథమిక పాఠశాల పిల్లలు తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్నారని, పిల్లలను బడికి పంపాలంటే ఎప్పుడు ఏ ప్రమాదానికి గురవుతారో తెలియని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అంబేద్కర్ సెంటర్ లో పంచాయతీ కార్మికురాలు రోడ్డుని ఊడిచే క్రమంలో ఇసుక లారీ తగిలి చనిపోవడం జరిగిందని, రోడ్డు దాటాలంటే భయమేస్తుందని, అధిక వేగంతో వెళుతున్న ఇసుక లారీలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారని పేర్కొన్నారు. భద్రాచలం పట్టణంలో కోర్రాజుల గుట్ట సెంటర్ అంబేద్కర్ సెంటర్ బస్టాండ్ ముందు మానస హోటల్ ఎదురుగా నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో పెద్దపెద్ద గుంతలు పడ్డాయని, వెంటనే మరమ్మతులు చేయించే విధంగా కృషి చేయాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తంబళ్ల కృష్ణార్జునరావు, యక్కటి శ్రీనివాసరావు,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జెట్టి రామకృష్ణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్,పచ్చల రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో 3 సీట్లు సాధించిన బ్రిలియంట్ విద్యార్థులు

*సారపాక, ప్రభాతవార్త :*

నూతనంగా స్థాపించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జవహర్ నవోదయలో శనివారం ప్రకటించిన నవోదయ ఫలితాలలో సారపాక బ్రిలియంట్‌లో కోచింగ్ తీసుకుని నవోదయలో సీట్ సాధించిమొట్టమొదట అడుగు మోపుతున్న విద్యార్థి పల్లి. ప్రైసీన్ బ్రిలియంట్ నవోదయ కోచింగ్ డైరెక్టర్ డాక్టర్. బి.ఎన్.ఆర్ మెమెంటో ఇచ్చి అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాల నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి సంవత్సరం నవోదయలో సీట్లు సాధిస్తూ ఎందరో విద్యార్థులను జాతీయస్థాయిలో నిలిపినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రయత్నిస్తే ప్రతి విద్యార్థి ప్రతిభావంతుడే అనడానికి బ్రిలియంట్ నవోదయ కోచింగ్ విద్యార్థులే ప్రత్యక్ష నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా జూన్ 28 నుండి నవోదయకు కోచింగ్ ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా గురు బ్రహ్మ అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఎన్.ఆర్ కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ మిసెస్ స్వర్ణ కుమారి,విద్యార్థులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకంపై శిక్షణ

**- నిర్వాసిత మహిళలు సద్వినియోగం చేసుకోవాలి: రజాక్**



రుద్రంపూర్, జూలై 12 - ప్రభాతవార్త:

సింగరేణి యాజమాన్యం మహిళలకు తేనె టీగల పెంపకం పై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, అగర్తల, వెస్ట్ త్రిపుర వారిచే ఉచిత శిక్షణ తో పాటుగా సంబంధిత పరికారాలను ఇచ్చి స్వయం ఉపాధి కల్పించేలా ప్రోత్సహిస్తుందని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ తెలిపారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం. షాలేం రాజు జీకేటిసి మరియు వీకేటిసి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలు (అనగా (కొత్తగూడెం (6,7,8,9 వార్డ్ లకు చెందిన నిర్వాసితులకు), (పెనగడప, రామవరం, రుద్రంపూర్, ధన్బాద్, గరీబ్ పేట్, పెనుబల్లి(చుంచుపల్లి మండలం), రాంపూర్, తిప్పనపల్లి, అంబేద్కర్ నగర్, సీతంపేట్, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, వనమా నగర్ (ప్రశాంతి నగర్) మహిళాలకు ఉచిత స్వయం ఉపాధిని కల్పించేందుకు తేనెటీగల పెంపకంలో శిక్షణతో పాటుగా సంబంధిత పరికరాలను కూడా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఆసక్తి కలిగిన పై గ్రామాలలోని మహిళాలు తమ దరఖాస్తులను అందజేయాలని చెప్పారు. ప్రభావిత గ్రామాలలోని ఆసక్తి గల మహిళాలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని స్వయం ఉపాధి పొంది లబ్ది పొందాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# 'వార్తా' కథనాలకు స్పందన...

**- ఆరా తీసిన ఎస్‌బీ అదికారులు**

**- అసలు సూత్రధారులెవరనే కోణంలో ఇంటిలిజెన్స్ ఆరా**

కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:

'వార్తా' పత్రికలో శనివారం ప్రచురితమైన కథనాలకు ఎస్‌బీ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. శనివారం ప్రచురితమైన 'మంత్రి పేరు చెప్పి లక్షలు వసూలు..' అదే విధంగా 'బఫర్ జోన్‌లో బహుళ అంతస్తు'... అనే కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ కథనాలపై ఇంటిలిజెన్స్ అధికారులు ఆరా తీశారు. అయితే దొంకదారి విషయంలో మంత్రి పేరు చెప్పి లక్షలు వసూలు చేస్తుంది ఎవరు... అవినీతి అక్రమాలకు పాల్పడుతూ మంత్రి పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న ఆ నాయకుడు ఎవరనే కోణంలో దర్యాప్తు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అదే విధంగా లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీలో బఫర్ జోన్‌లో బహుళ అంతస్తు నిర్మాణం చేపడుతున్నా కానీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు... అసలు బఫర్ జోన్ అని తెలిసినా నోటీసులు ఇచ్చి ఊరుకున్న అధికారులు.. ఇందులో ఎవరి పాత్ర ఏ మేరకు ఉంది... అనే విషయాలపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు అవగతమవుతోంది. ఇన్ని రోజులు స్తబ్దుగా ఉన్న విషయాలను వార్తా పత్రిక బహిర్గతం చేయడంతో ఇప్పుడు ఈ విషయాలపై చర్చ నడుస్తోంది. లక్షలు వసూలు చేస్తుంది ఎవరు... బఫర్ జోన్ అని తెలిసినా కానీ నిబంధనలకు విరుద్ధంగా ఎవరెవరైతే నిర్మాణాలు చేపడుతున్నారో వారంతా కలవరపడుతున్నట్లు తెలుస్తోంది.

# పలు కుటుంబాలను మర్యాదపూర్వకంగా కలిసిన రాఘవ

కొత్తగూడెం టౌన్, జూలై 12 - ప్రభాతవార్త:

సుజాతనగర్ మండలం లో పలు కుటుంబాలను మర్యాదపూర్వకంగా కలిసి నూతనగా పెళ్లయిన దంపతులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్‌రావు పట్టు వస్త్రాలు అందించడం జరిగింది. సర్వారం గ్రామపంచాయతీ సర్పంచ్ శారద రాము కుమారుడు దంపతులను ఆశీర్వదించడం జరిగింది, సర్వారం బి ఆర్ ఎస్ నాయకులు జరుపుల కుమార్ కుటుంబ సభ్యులకు మర్యాదపూర్వకంగా కలిసి నూతన వస్త్రాలు అందించారు. సింగభూపాలెం సర్పంచ్ కృష్ణ చైతన్య కుటుంబ సభ్యులను దంపతులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలో నూతనగా పెళ్లయిన దంపతులకు అదేవిధంగా బిఆర్ఎస్ కార్యకర్తలను కుటుంబాలను పమర్శించి యోగక్షేమం తెలుసుకున్నారు వారితో పాటుగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య



మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా పాల్వంచ మహిళా అధ్యక్షురాలు మంజుల కొత్తగూడెం కౌన్సిలర్ అంబుల వేణు సర్పంచ్ బానోతు లక్ష్మణ్, నున్న వెంకన్న మామిడాల సాంబశివరావు గాజుల కృష్ణ ఆవాల కార్తీక్ కత్తి బాలకృష్ణ బూరుగు ఇస్తారయ్య మాసిన శ్రీకాంత్ గరిక వెంకటనారాయణ బాలాజీ నాయక్ జక్కుల పాల్గొన భీముడు కుమార్ కరాటే శ్రీనివాస్ బొందుల శ్రీధర్ హైమత్ శ్యాంసుందర్ రెడ్డి ఉబనపల్లి ప్రసాద్ చిట్లూరు సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి...

**- సెయింట్ జోసెఫ్‌లో ఘనంగా నాయకత్వ బాధ్యతల అప్పగింత**

**- పాల్గొన్న టూ టౌన్ సిఐ ప్రతాప్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 12 - ప్రభాతవార్త:



విద్యార్థులు నాయకత్వ లక్షణం అలవర్చుకోవడంతో పాటు జవాబుదారితనాన్ని ఖచ్చితంగా పాటించేలా తయారు చేయాలని కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి.ప్రతాప్ అన్నారు. శనివారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ధన్బాద్ హైస్కూల్లో విద్యార్థులకు నాయకత్వ బాధ్యతల అప్పగింత (ఇన్వెస్టిచర్ సెర్మనీ)పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి.ప్రతాప్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ముందుగా విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ కు, ముఖ్యఅతిథికి గౌరవ వందనం చేశారు.



అంకితభావం, చిత్తశుద్ధితో పాటు నాయకత్వ విలువలను పెంపొందంచుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రపంచానికి నైతికత, దూరదృష్టి కలిగిన నాయకత్వం అవసరమని, నిరంతర అభ్యసనంతో నైపుణ్యాలను పెంపొందించుకొని నాయకత్వ లక్షణాలను మెరుగుపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా స్కూల్ పీపుల్ లీడర్ (విద్యార్థి, విద్యార్థిని) క్లబ్ జనరల్ సెక్రెటరీ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ నాలుగో తరగతి నుండి పదో తరగతి వరకు (గ్రీన్ ,రెడ్ ,హెల్లో, బ్లూ) గ్రూపుల కెప్టెన్లను ఎన్నుకొని వారి చేత ముఖ్యఅతిథి ప్రమాణస్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జేరో మియాస్, బ్రదర్ దయాబాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పైడిపల్లి మనోహర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ రేణుకా చౌదరి

పాల్వంచ టౌన్, జూలై 12 - ప్రభాతవార్త:



ప్రముఖ కాంట్రాక్టర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ రావు ఇటీవల మరణించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి రాజ్యసభ సభ్యులు గారపాటి రేణుకా చౌదరి శనివారం రోజున వారి స్వగృహానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రేణుకా చౌదరితో కలిసి మనోహర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారుడు పాల్వంచ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ విధించవద్దు...

**- సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్యా రమేష్**

కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:



న్యాయబద్ధంగా దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్ట కార్మికులను ఇబ్బందులకు గురి చేసే కాంట్రాక్టర్స్‌పై చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి సివిల్ జిఎం కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన అనంతరం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అఖిల భారత కార్మిక సంఘాలు నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రధాన డిమాండ్ తో సమ్మెలోకి దిగిన దేశవ్యాప్త కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు కూడా ఈ సమ్మెలో పాల్గొని తమ నిరసనను స్వచ్ఛందంగా తెలియజేశారనీ, చట్టబద్ధంగా సింగరేణి యాజమాన్యానికి సంబంధిత అధికారులకు 14 రోజుల ముందు సమ్మె నోటీసులు అందజేయడం జరిగిందని వారన్నారు. అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగా జులై 9న జరిగిన సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల కు జీతం చెల్లించకుండా ఒక్కరోజు జీతాన్ని కట్ చేసి కాంట్రాక్టర్లు ఇబ్బందుల పాలు చేసే అవకాశం ఉందని వారన్నారు. సింగరేణి యాజమాన్యం రూల్స్ ప్రకారం లేబర్ చట్టం ప్రకారం నో వర్క్ నో పే పద్ధతిని పాటించి చట్టబద్ధమైన సమ్మెలో పాల్గొన్న కార్మికులకు ఆరోజు కూడా జీతం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు . ఈ సందర్భంగా కొత్తగూడెం సివిల్ జిఎం గారి కార్యాలయంలో సిఐటియు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు గూగులోత్ సక్రాం,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పేదలకు, శ్రామికులకు ఎర్రజెండానే అండ...

**- వందేళ్ల సుధీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొన్న చరిత్ర సీపీఐది**

**- పాల్వంచ సమగ్రాబివృద్ధి, పారిశ్రామికీకరణలో సీపీఐ పెద్దన్న పాత్ర**

**- ఇయోజకవర్గ అభివృద్ధి పార్టీ మరింత విస్తరణకు తోడ్పడాలి**

**- జిల్లా, రాష్ట్ర మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

పాల్వంచ టౌన్, జూలై 12 – ప్రభాతవార్త:

పట్టణ పేదలకు, శ్రామికులకు ఎర్ర జెండానే అండ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక లారీ అసోసియేషన్ హాల్‌లో సీపీఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభ నిర్వహించారు. తొలుత మహాసభలు ప్రారంభం సూచీకగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో కూనంనేని మాట్లాడుతూ... వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న చరిత్ర సీపీఐకు ఉందని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మోకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100ఏండ్ల సుధీర్ణ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు,



కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు. తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించి ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పార్టీ మరింత విస్తరణకు తోడ్పడాలి అని పిలుపునిచ్చారు. ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వాడే లక్ష్మీ అధ్యక్షతన జరిగిన మహాసభలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరటి ప్రసాద్, కల్లూరి వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు గుండాల నాగరాజు, వి పద్మజ, డీ సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వర్క అజిత్, చెన్నయ్య, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, నిమ్మల రాంబాబు, కోరే కృష్ణ, శీతి రెహమాన్, కాసర్ల రామారావు, ్ర గౌస్ పాషా, మడుపు ఉపేంద్ర చారి, కుర్రు రమేష్, సత్యనారాయణ, బిక్కులాల్, పద్మ, లక్ష్మీ, రాకేష్, రవి, వెంకట్రామయ్య, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా కేఎల్‌ఆర్ వర్ధంతి

**- నివాళులర్పించిన మాజీ మంత్రి వనమా**

పాల్వంచ టౌన్, జూలై 12 – ప్రభాతవార్త:



ప్రముఖ కేఎల్‌ఆర్ విద్యాసంస్థల అధినేత కే లక్ష్మారెడ్డి వర్ధంతి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ఘన నివాళులర్పించారు. కేఎల్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సతీమణి నాగమణి, కుమారుడు సిద్ధార్థ, కుమార్తె సింధు, మేనల్లుడు మధుసూదన్ రెడ్డి లను పలకరించారు. వనమా వెంట వనమా రాఘవేందర్, కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజుగౌడ్, కాంపెల్లి కనకేష్, మల్లెల రవి చంద్ర, కనగాల బాలకృష్ణ, బత్తుల మధుచంద్, డిష్ నాయుడు, తెలంగాణ సురేష్, శీలం సమ్మయ్య గౌడ్, బట్టు మంజుల, కంచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాల్లో వన మహోత్సవం

**- ప్రకృతిని రక్షించుకోవడం అంటే మన భవిష్యత్తును రక్షించుకోవడమే: ఎస్ఓ శారద**

అన్నపురెడ్డిపల్లి, జూలై 12(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా జూలై మాసంలో అనేక రకాల మొక్కలు నాటించేందుకు చక్కటి కార్యాచరణ రూపంతో శ్రీకారమైన వన మహోత్సవ కార్యక్రమంను అన్నపురెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా పాఠశాల్లో శనివారం నిర్వహించారు. మానవాళీ మనుగడుకు కీలకప్రాణాధారమైన మొక్కలు ప్రాధాన్యత. వాటి సంరక్షణ...ప్రకృతి పెంపుదల...సృష్టికరణ...వంటి బాధ్యతలతో మొక్కలు నాటించే దిశగా మహోన్నత ఉద్దేశంతో తల పెట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిసరాల్లో విద్యార్థినిల తల్లిదండ్రులు, విద్యార్థినిలు, ఉపాధ్యాయురాల్లుతో కలిసి స్పెషల్ ఆఫీసర్ శారద వివిధ రకాల మొక్కలను నాటారు. వాతావరణంలో మార్పులు ప్రభావంను తగ్గించేందుకు ప్రకృతి పెంపుదలకు విధిగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని. అడువులు సంరక్షణతో పాటు నీరు, వాతావరణ కాలుష్య నియంత్రణ పద్ధతులు పాటిస్తూ వ్యర్థాలను తగ్గించుకోవాలని. విద్యార్థినిలకు ఎస్ఓ సుచనలు చేశారు. ప్రకృతిని ప్రేమతో ధ్యానించడం వల్ల ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుందని స్పష్టం చేశారు. ప్రకృతిని రక్షించుకోవడం అంటే మన భవిష్యత్తును రక్షించుకోవడమే అని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలు శుభ్రత.. కుటుంబ ఆరోగ్యానికి మూలం..

**- వైద్యురాలు ప్రియాంక**

**- గుంపెన హెచ్ కాలనీలో ఆరోగ్య శిబిరం నిర్వహించిన వైద్య బృందం**

అన్నపురెడ్డిపల్లి, జూలై 12(ప్రభాతవార్త):

అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన గ్రామపంచాయతీలోని హెచ్ కాలనీలో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య బృందం ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. రోగులను పరీక్షించి తగిన మందులు అందజేశారు. రక్తపోటు, మధుమేహగ్రస్తులు ఆరోగ్య ఉప కేంద్రాల్లో ప్రతి నెలా క్రమం



తప్పకుండా పరీక్షలు చేయించుకొని. మందులు వాడాలని కోరారు. వర్షాకాల సీజన్లో ఇంటి లోపల వెలుపల ప్రదేశాల్లో ఉపయోగించని నీటి తొట్లు, ఇతర వస్తువుల్లో నీరు నిల్వలు లేకుండా తొలగించాలని సూచనలు చేశారు. ఇంటి పరిసరాల శుభ్రత కుటుంబ ఆరోగ్యానికి మూలమని. వైద్యురాలు ప్రియాంక హితవుపలికారు. వైద్య శిబిరం కార్యక్రమంలో పిహెచ్ఎన్ ఎస్తేర్ రాణి, హెల్త్ అసిస్టెంట్ రామదాసు, ఆరోగ్య కార్యకర్త రాణి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ చేతుల మీదుగా తైక్వాండో ట్రైనింగ్ పిల్లలకు బెల్ట్ గ్రేడింగ్, సర్టిఫికెట్ బహుకరణ

పాల్వంచ టౌన్, జూలై 12 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ డిఎస్పీ కార్యాలయంలో శనివారం తైక్వాండో అసోసియేషన్ బెల్ట్ ట్రేడింగ్ పరీక్ష విద్యార్థులు పాల్గొని వివిధ భాగాల్లో అద్భుతమైన ప్రదర్శనలు కనబరిచి బెల్టు, సర్టిఫికెట్ పాల్వంచ డిఎస్పి సతీష్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. వ్యవస్థాపకులు సీనియర్ ట్రైకాండో మాస్టర్ జె మరియమ్మ. ఉష. జె.రాము వీరమల్లు. ఎస్పీ సతీష్ చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్లు ఇచ్చి అభినందించారు. ఎల్లో బెల్ట్ దక్కించుకున్న వారు తరుణ్. బి. దివ్య తేజ. జె రాణి, బి.ఉదయ్, కే. శివ. కార్తీక్, భవదీప్, భవిత, శివ, నారాయణ, గ్రీన్ బెల్ట్ పొందినవారు బి.ప్రణవి, వి.వర్షిని, రామ్ వికాస్. లక్ష్మీ ప్రణతి, బర్ల అక్షయ్ బావిక, బ్లూ బెల్టు పొందినవారు ఎం. మిధున రాజ్, అమృత వర్షిని, భవిష్చంద్ర, భవజ్ఞ ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.





# మధిరలో.. ఇందిరమ్మ చుట్టూ రాజకీయం

**- తొలి జాబితాలో అనర్హులకు అందలం అంటూ సిపిఎం**

**- రాజకీయాలకతీతంగా ఎంపికలు చేశామంటున్న కాంగ్రెస్**

**- బహిరంగ వేదిక పై చర్చకు సిద్ధం అంటూ సవాల్ ప్రతి సవాళ్లు**

మధిర జూలై 12 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలలు సహకారం చేసే ఇందిరమ్మ పథకాన్ని అమలుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తొలివిడతలో భూమి ఉండి ఇల్లు లేని నిరుపేదలు ప్రత్యేకించి ఒంటరి మహిళలు కూలీలు మున్సిపాలిటీ గ్రామపంచాయతీలో పనిచేసే కుటుంబాలకు చెందిన వారు అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది. రెండో జాబితాలో ఇల్లు లేని నిరుపేదలను, ఇల్లు లేకున్నా ఇతర ఆర్థిక వనరులు ఆదాయ వనరులు కలిగిన వారిని మూడో జాబితా కింద ప్రజా పాలన దరఖాస్తుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ లు మున్సిపాలిటీల పరిధిలో గ్రామసభలు నిర్వహించి ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల జాబితాలను ప్రకటించింది. తొలిసారి ప్రకటించిన జాబితాలో అవకతవకలు జరిగాయన్న ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరో మారు థర్డ్ పార్టీ సర్వేను నిర్వహించి ఆ తదుపరి ఇందిరమ్మ కమిటీల సూచనలతో అర్హుల జాబితాలను ప్రకటించింది. మధిర నియోజకవర్గంలో కూడా ఈ ప్రక్రియ ఈ క్రమంలో కొనసాగింది. మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక ప్రక్రియకు సంబంధించి జాబితాలను అధికారులు సిద్ధం చేసినప్పటికీ వీటిని ప్రకటించలేదు. మండలాల పరిధిలో గ్రామ పంచాయతీల వారీగా ఎంపిక చేసిన తొలి విడత అర్హుల జాబితాలో భాగంగా ఇటీవల మధిర బోనకల్లు చింతకాని ముదిగొండ ఎర్రుపాలెం మండలాలలో ప్రతి మండలానికి 600 మంది చొప్పున అర్హులైన లబ్ధిదారుల ఎంపికను అధికారులు ప్రకటించారు ఈ మేరకు స్థానిక శాస్త్ర సభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతులమీదుగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేయడం ఎంపికైన లబ్ధిదారులు ఇందిరమ్మ నిర్మాణాల కు సిద్ధం కావడం కొనసాగుతున్న ప్రక్రియ. కాగా గ్రామాల స్థాయిలో పారదర్శకతకు ప్రాధాన్యతను కల్పించే దిశగా అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకం తో పాటు స్థానికంగా ఉన్న గ్రామస్థాయి నాయకులు ఇందిరమ్మ కమిటీ క్లస్టర్ ఇంచార్జిల సంయుక్త ఎంపికతో పాటు గ్రామ కార్యదర్శులు మండల స్థాయి స్టీరింగ్ కమిటీ అధికారుల ధ్రువీకరణతో జాబితాను ప్రకటించినట్లు అధికారిక సమాచారం. ఇదే అంశాన్ని కాంగ్రెస్ పార్టీ కూడా వెల్లడిస్తుంది. కాగా గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు కనీసం ఆసరా లేని ఇంటి స్థలాలు ఉన్న లబ్ధిదారులను కాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నచ్చిన వారికి అర్హుల జాబితాలో అవకాశం కల్పించారని, వీరిలో ఉన్నత వర్గాలకు చెందిన వారు ఇతర దేశాలలో స్థిరపడిన సంతానం కలిగిన వారు, పక్క గృహాలు కలిగిన వారిని ఎంపిక చేశారని వామ పక్ష పార్టీ సిపిఎం విమర్శలను ఎక్కిపెట్టింది. ఈ క్రమంలో శుక్ర వారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట దెందుకూరు, ఖమ్మంపాడు గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులుగా ఉన్నట్లు పేర్కొన్న కొంతమందితో నిరసన ధర్నాను నిర్వహించడంతోపాటు గ్రామంలో పేదల నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు ఒకరిద్దరు నాయకులు డబ్బులు వసూలు చేశారని ఆరోపణలను బలంగా వినిపించే ప్రయత్నం చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఆరోపణలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు అత్యంత సన్నిహితంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుని పై ఇందిరమ్మ కమిటీలో సభ్యురాలుగా ఉన్నట్లు పేర్కొన్న మహిళ ఆరోపణలు చేయడం రాజకీయంగా విమర్శలకు తావిచ్చింది. తాము కాంగ్రెస్ పార్టీ ప్రజా యొక్క సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి మద్దతుగా ఉన్నామంటూ అర్హులైన పేదలకు ఇందిరమ్మ ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం ద్వారా న్యాయం జరగాలని మాత్రమే కోరుకుంటున్నామని సిపిఎం నాయకులు పేర్కొనడం గమనించాల్సిన అంశం. అలాగే గ్రామాలలో కొంతమంది నాయకులు చేస్తున్న రాజకీయ ఆధిపత్య ధోరణులు ప్రభుత్వ విధానాలపై వ్యతిరేకతను ప్రదర్శించేవిగా మారుతున్నాయని ఇదే ప్రక్రియ కొనసాగితే అనర్హుల జాబితాలతో ఉద్యమ కార్యచరణకు సిద్ధమవుతామని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి మీడియా సమక్షంలో వెల్లడించడం ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలలో ఎంతో కొంత లోపం జరిగిందన్న రీతిలో చర్చకు తావివ్వడం జరిగిందని చెప్పవచ్చు. కాగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి సిపిఎం పార్టీ టిఆర్ఎస్ పార్టీకి తొత్తుగా బీ టీం గా ఉనికి కోసం కాంగ్రెస్ పార్టీ పై నాయకుల పై విమర్శలు చేస్తున్నారని, పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరించి ఏ రోజు ప్రజా సమస్యలపై పోరాటాలు చేయని సిపిఎం నాయకులు కావాలని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితా పై విమర్శలు చేయడం ను కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ తీవ్రంగా ఖండించారు. అలాగే గ్రామాలలో వచ్చిన దరఖాస్తులతో అర్హుల జాబితాను పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని దీనిపై మీడియా సమక్షంలో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సిపిఎం చేసిన సవాల్ కు ప్రతి సవాల్ చేయడం స్థానిక సంస్థల సమరానికి ముందు మధిర నియోజకవర్గ కేంద్రంలో రాజకీయ పార్టీల మధ్య పోరు కు ఇందిరమ్మ అస్త్రంగా మారింది అని చెప్పవచ్చు.




## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**- అనర్హుల కేటాయింపులు, ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి**

**- ఉద్యమ కార్యచరణకు సిద్ధం**

**- సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు**

మధిర జూలై 12 ప్రభాతవార్త :

మధిర నియోజకవర్గ పరిధిలో తొలి విడతలు ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో అనర్హులకు అవకాశం కల్పించారని వారిని తొలగించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు డిమాండ్ చేశారు. శనివారం మధిరలోని సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో కొంతమంది నాయకులు నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ కమిటీల గ్రామసభల సిఫారసులను పరిగణలోకి తీసుకోకుండా ఇస్టారితిన ఎంపికలు చేశారన్నారు. తొలి విడతగా నియోజకవర్గంలో 3500 మంది లబ్ధిదారులకు అవకాశం కల్పించే క్రమంలో అనర్హులకే అందలం దక్కిందని, నిజమైన లబ్ధిదారులకు పారదర్శకంగా




న్యాయం జరిగేలా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ చూపాలని గోపాల్ రావు కోరారు. ప్రతి గ్రామంలో అనర్హుల ఎంపికకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, అధికారులు కూడా నాయకుల ప్రలోభాలతో అర్హులకు అన్యాయం చేశారని విమర్శించారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలకు తాము మద్దతుగా ఉంటామని అదే క్రమంలో అర్హులైన పేదలకు అన్యాయం జరిగితే ఉద్యమ కార్యచరణకు వెనకాడేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఈ సమావేశంలో మండల కార్యదర్శి మంద సైదులు, సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడికంటి మురళి ఉన్నారు.

## ఘనంగా డా.చందా సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు

కరకగూడెం, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా డా.చందా సంతోష్ కుమార్ తో కేక్ కట్ చేయించి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ .అనంతరం వారు మాట్లాడుతూ, చందా సంతోష్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,రాజకీయం పరంగా అభివృద్ధి చెందుతూ మంచి స్థాయిలో ఉంటూ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్.చందా సంతోష్ కుమార్ వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరు




పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోలేం నాగేశ్వరరావు,నియోజకవర్గ యువజన నాయకులు మిట్టపల్లి నితిన్,మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు,మహిళా నాయకురాలు చందా రత్నమ్మ ,మండల నాయకులు షేక్ రఫీ ,కరకపల్లి నాగేశ్వర్ ,గాందర్ల రామనాథం,చెన్నూరు రవీందర్ ,గోగు కిరణ్ ,దుర్గం కన్నయ్య ,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## రామారావును పరామర్శించిన తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు

బోనకల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ పేరు సంపాదించిన జక్కుల రామారావు గారు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆయన ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కౌలు సంఘం ఉపాధ్యక్షునిగా, ఏఐకేఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మరియు సిపిఐ మండల సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు ఈ నెల జూన్ 9న, అకస్మాత్తుగా గుండె సంబంధిత సమస్యలు తలెత్తడంతో ఆయనను కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు తక్షణమే పరీక్షలు నిర్వహించి, స్టెంట్లు వేశారు. రైతు సంఘం నాయకులు గోవిందాపురం గ్రామంలో ఆయన నివాసానికి వెళ్లి సిపిఐ జాతీయ సమితి సభ్యులు, ఏఐకేఎస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఏ ఐ కె ఎస్ జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, తెలంగాణ రాష్ట్ర మహిళా సభ్యురాలు పోటు కళావతి , రైతు నాయకులు శంకర్రావు, రజక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు తమ్మరపు బ్రహ్మం తదితరులు పరామర్శించారు.

## రాజకీయాలకతీతంగా అర్హులకే ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు

**- ఉనికి కోసం సిపిఎం విమర్శలు**

మధిర జూలై 12 ప్రభాతవార్త :

మధిర మండలంలో నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కిషోర్ పేర్కొన్నారు శనివారం మంది పార్టీ కార్యాలయంలో ఖమ్మంపాడు దెందుకూరు గ్రామాల లబ్ధిదారులు నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. మండలంలో ప్రతి గ్రామంలో పారదర్శకమైన రీతిలో ప్రభుత్వ నిబంధనల మేరకు తోలివిడత లబ్ధిదారుల ఎంపికను చేయడం జరిగిందని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓర్వలేక ఉనికిని కాపాడుకునేందుకు ఇందిరమ్మ లబ్ధిదారులను బూచిగా చూపి విమర్శలు చేస్తున్నారని అన్నారు. గ్రామాల స్థాయిలో గ్రామసభలు నిర్వహించి వచ్చిన దరఖాస్తుల మేరకు అర్హులైన లబ్ధిదారులు జాబుతాను సిద్ధం చేయడం జరిగిందని మిగిలిన లబ్ధిదారులందరికీ రెండో విడత మూడో విడతలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును ప్రభుత్వం చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుకు కొంతమంది నాయకులు డబ్బులు డిమాండ్ చేశారని సిపిఎం చౌకబారు విమర్శలు చేసిందని, పేదల వద్ద డబ్బులు తీసుకునే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి నాయకులకు లేదని ఆయన హితువు పలికారు. సిపిఎం పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలపై మీడియా సమక్షంలో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మువ్వా వెంకయ్య బాబు, నిడమనూరు వంశీకృష్ణ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అన్నదాతలకు బాసటగా మంత్రి తుమ్మల

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల పరవళ్లు
- సాగునీరు లేక ఎండుతున్న పంటలు
- సాగర్ నీటి విడుదలకు కొంతమేర ఆలస్యం
- సీతారామా ప్రాజెక్టు నుంచి నీరు విడుదలకు మంత్రి ఆదేశం
- మంత్రి ఉత్తమ్‌తో మాట్లాడిన మంత్రి తుమ్మల
- రెండు జిల్లాల కలెక్టర్లకు నీటి విడుదలకు కీలక ఆదేశాలు
- మంత్రి తుమ్మలకు జేజేలు పలుకుతున్న రైతులు



**కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిజీ కొత్తూరు వద్ద మొదటి పంపు నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు అందక నారుమల్లు, పొలాలకు ఎండిపోతున్న తరుణంలో పంటలకు గోదావరి నీరు విడుదల చేయించి రైతన్నలకు కొండంత భరోసాగా నిలిచారు.

**- రైతుల, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తితో....**

జిల్లాలో వర్షాలు సకాలం లో పడక సాగు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తితో రంగంలోకి దిగిన మంత్రి తుమ్మల రైతాంగాన్ని ఆదుకునేందుకు గోదావరి జలాలు విడుదల చేయాలని నిర్ణయించారు. నిర్ణయమే తరువాయిగా సీతారామ ప్రాజెక్టు నుంచి నీటినీ ఉమ్మడి ఖమ్మంలోని జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టుకు విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తముమార్ రెడ్డి, కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు లేక, సాగర్ నీరు రాక వరి నారుమళ్ల, పొలాలు ఎండిపోతున్నాయని నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదలకు నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ కు మంత్రి తుమ్మల సూచించారు. వెనువెంటనే విద్యుత్ శాఖ అధికారులు, ఖమ్మం,



భద్రాద్రి జిల్లా కలెక్టర్లతోనూ మంత్రి తుమ్మల మాట్లాడారు. రైతంగ అవసరాలు దృష్ట్యా రైతులను ఆదుకునేందుకు తక్షణమే నీటి విడుదలకు కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

**- పంటలకు ఊపిరి పోసిన మంత్రి తుమ్మల...**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వైరా, సత్తుపల్లి, వర్షదారం మీద ఆధారపడిన అశ్వరావుపేట, కొత్తగూడెం ,పినపాక నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతులకు మంత్రి తుమ్మల ఊపిరి పోశారు. లక్షలాది ఎకరాలలో పంటలు సాగు చేసి, నారుమల్లు పోసి వర్షాలు, సాగర జలాల కోసం చూస్తున్న రైతులకు సాగర్ నీరు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్న నేపద్యంలో రైతులు ఆందోళన చెందారు. మంత్రి తుమ్మలకు సమస్యను వివరించారు. నీరు లేకుంటే పంటలు నిలు వునా ఎండిపోతాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి తుమ్మల ఆయకట్టు పరిధిలో రైతులకు నీరు అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. చెప్పిన వెంటనే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీరు విడుదల చేయించి... రైతన్నల ఆప్తమిత్రుడిగా చెరగని ముద్ర వేశారు. మంత్రి తుమ్మల అనూహ్య నిర్ణయంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి చేసిన కృషికి మంత్రి తుమ్మలకు రైతన్నలు జేజేలు పలుకుతున్నారు.

**- జిల్లా సస్యశ్యామలమే తుమ్మల లక్ష్యం...**

ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల కీలక అడుగులు వేస్తున్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , సీతమ్మ సాగర్ లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు విశేష కృషి చేశారు. సీతారామ ప్రాజెక్టు ఆది నుంచి పూర్తి చేసేలా అహర్నిశలు శ్రమించారు. అన్నదాతలు ఇబ్బందుల్లో ఉన్నారనే మాట వినగానే ప్రభుత్వం యంత్రాంగాన్ని మొత్తం కదిలించి రైతులకు నిరంధించేలా చొరవ చూపారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీతారామ ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ పి డీసీఎల్ ఎస్సీ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో చౌదరి విస్తృత పర్యటన

- లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

**కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం, పరిసర ప్రాంతాల్లో రాజ్యసభ సభ్యురాలు, ఎంపీ రేణుకా చౌదరి విస్తృతంగా పర్యటించారు. సీపిఎం రాష్ట్ర నాయకులు అమరజీవి కామ్రేడ్ కాసాని ఆయిలయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు,కుటుంబాన్ని పరామర్శించారు. కాసాని ఆయిలయ్య కుమార్తె జ్యోతి ని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని ఆమె తెలిపారు. ఈ సందర్భం గా కాసాని అయిలయ్య, లక్ష్మీతో తనకు ఉన్న సంబంధాన్ని కొనియాడారు. ప్రజల కోరిక మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి కు కాసాని ఆయిలయ్య పేరు పెడతామని హామీ ఇచ్చారు, బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మండలం లోని సమస్యల కు కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్.ధర్మ గారు, వీర్ల రమేష్ గారు,పార్టీ మండల కమిటీ సభ్యులు కాత్రాల తిరుపతి రావు, గండమల భాస్కర్,చింతల శ్రీను,ఉడుగుల శ్రీకాంత్,నల్లగోపు పుల్లయ్య,బచలకూర శ్రీను,నర్రా శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేసి ప్రయాణీకులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అదే విధంగా పాల్వంచ మండలంలో విస్తృతంగా పర్యటించారు.

**- లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ**

స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి ఎంపీ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. 167 మంది కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు, 130 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, తహసీల్దార్ పుల్లయ్య, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పంచాయితీలో పడకేసిన పారిశుధ్యం!

- -కంపు కొడుతున్న డ్రైనేజీలు
- -పట్టించుకోని గ్రామపంచాయతీ
- -తీవ్రతరమవుతున్న దోమల బెడద
- -అనారోగ్యం పాలవుతున్న ప్రజలు



**కారేపల్లి జులై 11 ప్రభాతవార్త** మండల కేంద్రమైన కారేపల్లి గ్రామపంచాయతీ లో అంతర్ రహదారుల ప్రక్కనగల డ్రైనేజీలు అస్తవ్యస్తంగా మారాయి అడుగడుగునా పారిశుధ్య లోపం స్పష్టంగా కనబడుతుంది కంపు కొడుతున్న డ్రైనేజీలు దీనికి తోడు విపరీతమైన దోమలతో స్థానిక గ్రామస్తులు అనారోగ్యం పాలవుతున్నారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో డ్రైనేజీ మురికి నీరు బయటకు పోయే మార్గం లేక ఖాళీ స్థలంలోనే నిలిచి ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి దుర్వాసనను వెదజల్లుతున్న పట్టించుకుని నాధుడే కరువయ్యాడు ఇదే పరిస్థితి ప్రధాన రహదారి మార్గంలో డ్రైనేజీలు పూర్తిగా వ్యర్థాలతో నిండుకొని దారుణంగా తయారైందిబస్టాండ్ సెంటర్ సమీపంలో మేదర్ బజార్ ఫారెస్ట్ ఆఫీసు ప్రక్కన ఇరువైపులా గల డ్రైనేజీ పూర్తిగా మట్టిపూటికతో వ్యర్థాలతో నిండిపోయింది. దీంతో రహదారిపైకే మురికి నీరు ప్రవహిస్తుంది. ఇకపోతే డ్రైనేజీ పైనే రాంపులు ఏర్పాటు చేయడంతో సమస్య మరింత జటిలంగా మారింది.స్థానిక పంచాయతీల పాలన ముగిసిన తరువాత పంచాయతీ కి ప్రత్యేక అధికారి పాలన వచ్చిన ఏమాత్రం మెరుగుపడకపోవడం విచారకరం . ఇటీవల కారేపల్లి పర్యటనకు వచ్చిన సీఈవో సమస్యల విషయమై చర్యలు తీసుకుంటామని తెలిపిన ఎలాంటి పరిష్కారం జరగలేదు ఇది ఇలా ఉంటే కారేపల్లి ప్రధాన వీధుల్లో భాగమైన బస్టాండ్ సెంటర్ ఇతర ప్రాంతాల్లో డ్రైనేజీలు ఆక్రమించి కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలకు వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్న ఏ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి ఆక్రమణ తొలగించాలని సదరు నోటీసులు ఇచ్చిన తొలగింపు ప్రక్రియ చేపట్టకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా చెప్పవచ్చు ఇప్పటికైనా మండల కేంద్రమైన కారేపల్లి లో స్థానిక ప్రజల ఆరోగ్యాలను రక్షించే క్రమంలో డ్రైనేజీల క్లీనింగ్ పారిశుధ్య పనులు దోమల నివారణ చర్యలు ఆక్రమణలు తొలగించే ప్రక్రియ మండల అధికారులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు





# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-పట్టణ సీఐ ఎం.నాగరాజు



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ వస్తుందని, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం పట్టణ సీఐ ఎం.నాగరాజు శనివారం ఒక ప్రకటనలో కోరారు. గోదావరి అందాలను చూడడానికి యువకులు, సందర్శకులు వస్తూ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నట్లు అదేవిధంగా బ్రిడ్జిపై కూడా ఫోటోలు దిగుతూ విన్యాసాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆ ప్రదేశాల్లో నిత్యం పోలీసు పహారా ఉంటుందని, అటువంటి వారు హద్దుల్లో ఉండడం మంచిదని హెచ్చరించారు. బ్రిడ్జిపై సెల్ఫీల మోజులో పడి ఉన్న సమయంలో కాలు జారడం వంటివి జరిగి జరగరాని ప్రమాదం జరిగే అవకాశం ఉందని, కావున యువకులు పలు జాగ్రత్లఉ పాటించాలని, జాలర్లు, ఇతర యువకులు చేపలు పటేటనందుకు గోదావరి వద్దకు వస్తున్నారని, గోదావరి ఏ సమయంలో ఎంత నీటిమట్టం పెరుగుతుందో అంచనా వేయలేక ప్రమాదాల భారిన పడే అవకాశం లేకపోలేదని, కావున గోదావరి వెళ్లవద్దని సూచించారు. గోదావరి వరదల దృష్ట్యా ప్రమాద ప్రదేశాల్లో నిషేధ ఆజ్ఞలు అమలులో ఉన్నాయని, హద్దులు మీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. యువకులపై, చిన్నపిల్లలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, సరదాలకు ఇది సమయం కాదని సూచించారు. ఏమైనా అపాయం ఏర్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.




# రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

**- గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**- కె.వి. బంజరలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ప్రభాతవార్త ఖమ్మం:**

గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి తుమ్మల శనివారం రఘునాథపాలెం మండలం కె.వి. బంజరలో కెవి బంజర నుండి క్రొత్త తండా క్రాస్ రోడ్డు వరకు ఎస్.టి.ఎస్.డి.ఎఫ్. నిధులు ఒక కోటి 30 లక్షల అంచనాతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. గ్రామంలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, మనం చేసే పని పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను గ్రామ ప్రజలు పర్యవేక్షించాలని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ



పెట్టిందని అన్నారు. గ్రామంలో గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలను ఎంపిక చేసి వారికి 5 లక్షల రూపాయల సహాయం అందించి సొంత ఇళ్ళు నిర్మాణం చేసే విధంగా అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మండల ఎంపీడీవో అశోక్ కుమార్ తహసిల్దార్ శ్రీలత కాంగ్రెస్ నాయకులు దీప్లా నాయక్ దేవ్ సింగ్ రామ్మూర్తి పూర్ణ ఆత్మ చైర్మన్ దిరిజాల చిన్న వెంకటేశ్వర్లు సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెజోనెన్స్ శ్రీనగర్‌లో మెహందీ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జూలై 12, ప్రభాతవార్త:**

స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజోనెన్స్ స్కూల్‌లో ఆషాఢ మాసం సందర్భంగా మెహందీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ౖడైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో తెలుగువారందరూ ఎంతో ఇష్టంగా గోరింటాకు పెట్టుకుంటూ కుటుంబ సభ్యులందరితో ఆనందాన్ని పంచుకుంటారని, మెహందీ తెలుగు వారి సంస్క ృతి, సాంప్రదాయల్లో ఒక భాగంగా ఉన్నదంటూ అలాంటి మెహందీని విభిన్న ఆకృతులలో కళాత్మకంగా పెట్టుకొని రంగురంగుల దుస్తులలో వచ్చి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరిని అభినందించారు. రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంస్కృతి, సాంప్రదాయాలకు



వారధిగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 35 మంది ఆపరేటర్ల బదిలీలు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, జూలై 12, ప్రభాతవార్త :**



జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ శాఖ ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఒకే చోట చాలా కాలం నుండి పనిచేస్తున్న 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లను, 21 మంది భూ భారతి ఆపరేటర్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు గాను ఎన్నో ఏళ్లుగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ శాఖలో సిసిఎల్ఏ పరిధిలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు, భూభారతి ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేసి రిలీవింగ్, జాయినింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. పాలనలో జవాబుదారీతనం, పూర్తి పారదర్శకత దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది విధుల్లో అవినీతికి ఆస్కారం లేకుండా, ప్రజలకు న్యాయం చేకూర్చాలనే నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.

## నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఖమ్మం జూలై 12, ప్రభాతవార్త:**


తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి తమను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ముజు వెంకన్న అన్నారు.ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుడు బొడ్డు నాగేశ్వరరావును తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో బయ్యారం మండల



హెడ్ క్వార్టర్ లో ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మహబూబాబాద్ జిల్లా మూడు జిల్లాల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది . అందులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీలో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉద్యమ కళాకారుడైనటువంటి బొడ్డు నాగేశ్వరరావును ఎంపిక చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ ముజు వెంకన్న నియామక పత్రాన్ని అందించడం జరిగింది.

## సీతారాములకు ఎన్టీఆర్ జాతీయ అవార్డు

**ఖమ్మం కల్చరల్ జులై 12 ప్రభాతవార్త:**



విశ్రాంత ఉద్యోగి ప్రముఖ కవి రచయిత కోమకుల సీతారాములకు పద్మశ్రీ నటరత్న నందమూరి తారక రామారావు జాతీయ పురస్కారాన్ని అందజేశారు హైదరాబాద్ త్యాగరాజ గ్రామసభలో శనివారం జరిగిన తెలుగు వెలుగు సాహిత్య వేదిక అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సరస్వతి మాత ఉపాసకులు డాక్టర్ దైవాజ్ఞ శర్మ. డాక్టర్ వంగార శాంతికృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఎన్టీఆర్ అవార్డును అందుకున్న సీతారాములను పలువురు అభినందించారు.

## త్రివేణిలో మాక్ పోలింగ్

**ఖమ్మం విద్యా విభాగం జూలై 12, ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల చేత ముందుగా నామినేషన్ ప్రక్రియ ఆ తర్వాత ఎన్నికల గుర్తు కేటాయింపు ఆపైన ప్రచారం ఇది పూర్తయిన తర్వాత ఎన్నికల ప్రక్రియ ఈ రకంగా ఒక ఎన్నిక ఏ విధంగా జరుగుతుందో విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఎన్నికైన విద్యార్థు లు తమ తమ బాధ్యతల్లో సంవత్సరమంతా కొనసాగుతారని అన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు ఇన్వెస్టర్ సెర్మనీ ద్వారా వారి వారి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఎన్నికల ప్రక్రియను పోలి ఉండడం మూలంగా విద్యార్థిని విద్యార్థులు ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి




విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## 14 న బుద్ధునితో నా ప్రయాణం నాటక ప్రదర్శన

**ఖమ్మం కల్చరల్ జూలై 12 ప్రభాతవార్త:**

బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా ఎన్ సెవెన్ రికార్డింగ్ స్టూడియో ఆధ్వర్యంలో బుద్ధినితో నా ప్రయాణం తెలుగు నాటకం ఈనెల 14వ తేదీ సాయంత్రం ఖమ్మం భక్త రామ్ దాస్. కళాక్షేత్రంలో ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళాకారులు కళాభిమానులు పెద్ద సంఖ్యలో కళాక్షేత్రానికి హాజరై నాటకాన్ని తిలకించాలని వారు కోరారు

# బాలవెలుగులో నిత్యావసర వస్తువులు వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12:



మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం చార్టర్డ్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు జన్మదిన వేడుకల్లో భాగంగా మండలంలోని సంతోష్‌నగర్ గ్రామంలోగల బాలవెలుగు పాఠశాలలో 100కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ మీరాహుస్సేన్, ఎం.శ్రీనివాసరావు, అడబాల నాగేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, గాజుల రమేష్‌కుమార్, కముజు చంద్రమోహన్, గుడవల్లి లక్ష్మణరావు, భాగం రమేష్‌కుమార్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, చింతపల్లి శ్రీరాములు, వి.నాగేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వట్లేదు

- ఎమ్మెల్యేల కనుసన్నల్లోనే లబ్ధిదారుల ఎంపిక
- ఏజెన్సీలో ట్రైబల్ సొసైటీ దారులను మోసం చేస్తున్న ఇసుక మాఫియా
- బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12:

పినపాక నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అసలైన లబ్దిదారులకు ఇవ్వకుండా, పైరవీ లు చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం స్థానిక స్నేహ గార్డెన్స్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇండ్లల్లో కేంద్ర ప్రభుత్వం వాటా వున్న, 40 శాతం కోటా మాత్రమే ఎమ్మెల్యే లకు కేటాయించగా పూర్తి గా వారి కనుసన్నల్లోనే లబ్దిదారులను ఎంపిక చేసుకుంటున్నారని ఎమ్మెల్యేల కనుసనల్లోనే ఎంపిక అన్నారు. పినపాక నియోజకవర్గంలో ఇసుక మాఫియా ట్రైబల్ సొసైటీ లోని సభ్యులను మోసం చేస్తూ, వారి అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్న రైజింగ్ కాంట్రాక్టర్లు, వారికి వత్తాసు పలికే అధికారుల చేస్తున్న అక్రమాలపై త్వరలో జాతీయ ట్రైబల్ కమిషన్ పిర్యాదు చేస్తామన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పై చేసిన అనుచిత వ్యాఖ్యల పై మాట్లాడుతూ బీజేపీ పార్టీ, కాంగ్రెస్ ల కుటుంబ పార్టీ కాదు, కోట్లాది రూపాయలు ఇచ్చి పార్టీలో పదవులు కొనుక్కోవాల్సిన అవసరంలేదు. రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నుండి కష్టపడి, న్యాయవాది వృత్తిలో ఉన్నత శిఖరాలు అధిరోహించి బీజేపీ పార్టీ సిద్ధాంత పరంగా బూత్ అధ్యక్షుడి నుండి జాతీయ అధ్యక్షుడి వరకు ఒకే రకమైన ఎన్నిక ద్వారా నియామకం జరుగుతుందన్నారు. అంతే కానీ తండ్రుల వారసత్వ రాజకీయాలను అడ్డుపెట్టుకొని పైకి వచ్చిన వ్యక్తి కాదని అనుచిత వ్యాఖ్యలన వెనక్కు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, మండల అధ్యక్షులు పట్టా భిక్షపతి, ఈసాల వెంకటేశ్వర్లు, శివప్రసాద్, సాయి, జిల్లా నాయకులు కామసాని వీర మధుసూదన్, కుంజా రామకృష్ణ, మీసాల దుర్గారావు, బోగే చందర్ రావు, ముత్యాల వెంకటేశ్వర్లు, లింగంపల్లి రమేష్, కంపెల్ల సాంబశివరావు, పల్లపు కిషోర్ బాబు ఏనిక రామచంద్రయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12:



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బాపూజి నగర్‌లో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. అనంతరం సీజనల్ వాధ్యులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, విజయ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ పంప్‌హౌస్ మోటర్-1 స్విచ్ఆన్‌చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12:



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం అశ్వాపురం మండలం బీజీకొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్ మోటర్-1 స్విచ్ఆన్‌చేసి నీటిని దిగువకు వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వృదాగా సముద్రంలో కలవకుండా గోదావరి నీటిని రైతులకు ఉపయోగపడే విధంగా దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. సుమారు 100కిలోమీటర్లు ప్రయాణం చేసి ఏన్కూరు వద్ద ఎన్ఎస్‌పీ కాల్వలో నీరు కలుస్తుందని, తద్వారా దిగువన సాగుకు ఇబ్బంది పడుతున్న రైతులకు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు రవికుమార్, టి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, తహశీల్దార్ మణిదర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు భిక్షమయ్య, మధుసూదన్‌రెడ్డి, కేశవరెడ్డి, రమేష్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతినెలా 7న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12:



ప్రతి నెలా 7వ తేదీకల్లా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల చెల్లింపుకు యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) మణుగూరు బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొండాపురం సీఎస్‌పీ డీజీఎం(ఈఅండ్ఎం) గౌడకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాష, ఆంగోత్ మంగీలాల్, తాటి లక్ష్మీనారాయణ, జి.సంజీవరావు, బి.నాగేష్, వెంకటేశ్వర్లు, ఆనంద్, లింగయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.




# మణుగూరు ఏరియాలో ఛేంజ్‌ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్టేటు జీఎం కార్యాలయంలో మెడికల్ గ్రౌండ్స్ ద్వారా ఛేంజ్‌ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్‌ను శనివారం నిర్వహించారు. ఏరియా క్వార్టర్స్ ఎలాట్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఎంసీ, టీ-2 టైప్ క్వార్టర్స్‌కోసం సింగరేణి ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి సీనియారిటీ ప్రకారం క్వార్టర్స్‌ను కేటాయించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్టేటు జీఎం బి. శ్రీనివాసచారి, ఎస్ఈ (సివిల్) పాత్రుడు, డాక్టర్ రమణయ్య, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై. రాంగోపాల్, వి.కృష్ణంరాజు, పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు ఎరువులు అందజేయాలి

- సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి సాంబశివరావు



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12 :

సకాలంలో రైతులకు ఎరువులు అందజేయాలని, అందుకు అవసరమైన చర్యలు వ్యవసాయశాఖ అధికారులు తీసుకోవాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడారు. యూరియా అందుబాటులో లేక పత్తి, మక్కజొన్న రైతులు ఇబ్బందిపడుతున్నారని అన్నారు. మండలంలో సుమారు 8వేల మంది రైతులు ఉన్నారని, వ్యవసాయశాఖ అధికారులు ఎరువుల కొరత లేకుండా చూడాలని ఎరువులు, పురుగు మందులు అధిక రేట్లరు అమ్ముతున్న ఎరువుల షాపులపై దాడులు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో రైతుల పక్షాన సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన డీఎం అండ్ హెచ్‌వో జయలక్ష్మీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 12:



మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును శనివారం డీఎంఅండ్ హెచ్‌వో జయలక్ష్మీ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. అనంతరం సీజనల్ వాధ్యులు, గోదావరి వరదలపై చర్చించారు. ముఖ్యంగా సీజనల్ వాధ్యుల వరదలపట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ దారులను అవస్తలు పేడుతున్న ప్రభుత్వం


దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ మండల కన్వీనర్, కో.కన్వీనర్ కణితి రాముడు, ఎం.డీ.జానిపాషాలు మాట్లాడుతూ.. ఆసరా పెన్షన్ దారుల అవస్థలపై ప్రభుత్వ విధానాన్ని తప్పు పట్టారు. గత కేసీఆర్ పది ఏండ్ల పాలనలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న రూ.200 పెన్షన్‌ను రూ.1000లకు చేసి మళ్ళీ ఐదేళ్ల కాలంలోనే రూ.2000లను ఆసరా పెన్షన్ పథకం పేరుతో 57 ఏండ్లునిండిన ప్రతిఒక్క పేదవారికి ఎటువంటి ఆంక్షలు లేకుండా సమగ్రంగా అమలుచేసారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మారునాడే ఆసరా పెన్షలు వృద్ధులకు,వితంతువులు 4000, వికలాంగులకు 6000 లు ఇస్తామని ఎన్నికల్లో ప్రజలను ప్రలోభాలకు గురిచేసి ఆశ చూపి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీని అమలు చేయకపోగా ఇప్పుడు ములిగేనక్క పై తాటికాయ పడ్డ చందంగా ఉన్నపెన్షన్ ఊడబికే పరిస్థితులు దాపురించాయని ఆరోపించారు. పెన్షన్ దారులు అందరూ వాళ్ళ ఆదాయ ధృవీకరణ పత్రాలను ఇవ్వాలని, మళ్ళీ కొత్త పెన్షన్ దారులవలే దరఖాస్తు పెట్టాలనే ఆంక్షలనుపెట్టి ఆసరా పెన్షన్ పొందుతున్న వృద్దులను, వికలాంగులను కనీసం కనికరం లేకుండా అయోమయంకి గురిచేసే విధానాన్ని మానుకోవాలని, గత ప్రభుత్వం లో పెన్షన్ పొందుతూ వస్తున్న వారికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా యధావిధిగా పెన్షన్ అమలు చేయాలని, ఇస్తానన్న రూ.4వేల పెన్షన్‌ను తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వారికి కొత్త పెన్షలు, 57 ఏండ్లు నిండిన వారికి, వితంతువులకు పెన్షన్ కొత్తవి మంజూరు చేయాలని, పెన్షన్ పొందుతున్న వారికి పెట్టిన నిబంధనలు విడనాడి యదావిధంగా ప్రభుత్వ పెన్షన్ కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌లు కాటెబోయిన వెంకటేశ్వర్లు, సోడే కొండయ్య, రాయపూడి పుష్పరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసిన జాలే శ్రీను యాదవ్

కామేపల్లి,జూలై 12 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్. రామచంద్రరావును కామేపల్లి మండలం మద్దుల పల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి శాలు వాతో సత్కరించి శుభాకాంక్ష లు తెలిపారు.ఈ సందర్భంగా జాలె శ్రీను యాదవ్ మాట్లాడు తూ రామచంద్రరావు విద్యార్థి దశలోనే ఏబీవీపీలో చేరి క్రియాశీలకంగా పని చేశారని, అనంతరం పార్టీలో పలు పదవులు అలంకరించారని తెలిపారు.భారత జనతా యువమోర్చాకు తొలి రాష్ట్ర కార్యదర్శిగా గుర్తింపు పొందా రని,పార్టీకి లీగల్ సెల్ కన్వీనర్ గా జాతీయ శాఖకు జాయింట్ కన్వీనర్ గా పనిచేశారన్నారు. టెలివిజన్ చర్చా కార్యక్రమం లో చాలా హుందాతనంగా సమస్యల మీద చర్చించి అంద రి మన్నులను చూరగొన్నారని వివరించారు.2009లో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో హైదరాబాద్ రంగారెడ్డి, మహబూబ్ గర్ జిల్లాల నుండి ఎన్నికయ్యారని ,తిరిగా 2015లో కూడా అదే స్థానంలో విజయం వరించిం దని స్పష్టం చేశారు.అదే విధం గా వారి వ్యాసాలు రాజకీయ నాయకులకు ఎంతో సమాచా రం అందించే విధంగా కూడా ఉంటాయి రాష్ట్ర,జిల్లా పార్టీ చూచనలతో,రాబోవు రోజులలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం దిశగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు.

# ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్యను కలిసిన బాబురావు

కొణిజర్ల జులై 12 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్,మాజీ సీనియర్ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్యను హైదరాబాదులోని సోమాజిగూడ లో ఫైనాన్స్ కమిషన్ కార్యాలయంలో వారి చాంబర్లో శనివారం ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్,హెచ్ ఆర్ సి సి ఐ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ జాయింట్ సెక్రెటరీ మోటపోతుల బాబురావువారిని మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.తొలుత వారి చాంబర్లో శ్రీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్యను మర్యాదపూర్వకంగా కలుసుకొని వారికి శుభాకాంక్షలు చెప్పారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో వారికి ప్రముఖుల సమక్షంలో పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాభివందనాలు తెలిపారు.ఈ సందర్భంగా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షులు శ్రీ సింగమలై వెంకట రమణయ్య,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దొబ్బేటి శ్రీనివాసరావు ఆదేశాలు సూచనలతో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ అనేక కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న విషయాన్ని వారికి తెలియజేశారు.అనేకమైనటువంటి స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేపడుతూ సమస్త అనేకమంది సభ్యులతో ముందుకు సాగుతుందని వారికి తెలియజేశారు.మీ సహాయ సహకారాలు తమ సంస్థకు అందించాలని ఈ సందర్భంగా బాబురావు వారిని కోరారు.సానుకూలంగా స్పందించిన చైర్మన్ రాజయ్య తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తామని మీరు ఎటువంటి మంచి కార్యక్రమాలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సపోర్ట్ తో పాటు మా మద్దతు కూడా ఉంటుందని వారు తెలియజేసినట్టు బాబురావు చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు బిషప్ కే లాజరస్ వారి సతీమణి సుధా సుందర్ అనిహారెడ్డి విజయలక్ష్మి తదితర ప్రముఖులు ఉన్నారు.

# మద్యం మత్తులో సర్జికల్ బ్లేడ్‌తో దాడి

**- నలుగురికి గాయాలు**







కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:

ఆటో డ్రైవర్ మద్యం మత్తులో సర్జికల్ బ్లేడ్ తో దాడి చేసి నలుగురు వ్యక్తులను గాయపరిచిన సంఘటన కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకున్నట్లు తెలిసింది.స్థానికుల కథనం మేరకు అందుకు సంబంధించి న వివరములు ఇలా ఉన్నాయి.ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఘర్షణ, దాడికి పాల్పడి అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులను బ్లేడుతో గాయపరిచాడు.గా యపరిచిన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.కాగా సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శిం చి కేసును విచారిస్తున్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రేగను పరామర్శించిన దిండిగాల..

ఇల్లెందుటౌన్, జూలై 12, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు మాతృమూర్తి రేగ నర్సమ్మ ఇటీవ లమరణించగా శనివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత దిండిగాల రాజేందర్ ఆయనను పరామర్శించి ఆమెకు నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఇల్లందు నాయకులు ఎస్. రంగనాథ్, జెకె శ్రీను, బావుసింగ్, ఘాజీ బాబా, జబ్బార్, వీరస్వామి, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, వసంత్, సుందరగిరి, శ్రీను, ఉపేందర్, సనా రాజేష్, శివ, ఎడ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రేణుకను కలిసిన గోచికొండ..

ఇల్లందు అర్బన్, జూలై 12, ప్రభాతవార్త:



కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి శనివారం కొత్తగూడెం కు రాగ ఇల్లందుకు చెందిన ఐ ఎన్ టి సి నేత గోచికొండ సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గోచికొండ శ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఇల్లందు ఏరియాలోని సింగరేణి గనుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రానున్న కాలంలో కార్మికులు, ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలన్నారు.

# నెరవేరిన దశాబ్దాల కల..

**- ఎమ్మెల్యే చొరవతో ఆర్టీసీ బస్సు ప్రారంభం**

ఇల్లెందుటౌన్, జులై 12, ప్రభాతవార్త:

దశాబ్దాల కాలంగా ఏజెన్సీ ప్రజలు ఆర్టీసీ బస్సు ప్రయాణం కోసం పడరాని పాట్లు పడ్డారు. మండలంలోని సర్వే తండాకు చెందిన ప్రజలు ఇల్లందు నియోజకవర్గ కేంద్రానికి వచ్చేందుకు ప్రైవేటు వాహనాలు దిక్కయ్యేవి. ఈ క్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చోరవతో శనివారం టీజీ ఆర్టీఎస్ బస్సును ప్రారంభించడం జరిగింది. దింతో ఏజెన్సీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత కొన్ని ఏళ్లుగా బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సులను నడపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాయకులు జానీ, సువర్ణపాక సత్యనారాయణ, తాటి భిక్షం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు, కార్యకర్తలు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.



# యువత మత్తుకు బానిస కావొద్దు

**నార్కోటిక్ స్నైపర్ డాగ్ తొ ముమ్మురర గా పోలీస్ ల తనిఖీలు.**
**డ్రగ్స్ నీ పేలుడు పదార్థాలను పసిగడతాయి.**
**ప్రతి రోజూ విస్తృతంగా తనిఖీలు .**
**పసర ఎస్.ఐ. అచ్చు. కమలాకర్.**

గోవిందరావుపేట ప్రభాతవార్త.డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే, పోలీసుల లక్ష్యమని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదనిపసర ఎస్. ఐ. అచ్చు. కమలాకర్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పసర సి.ఐ. గద్ద.రవీందర్ సూచనల మేరకు, శనివారం గోవిందరావుపేటలో స్థానిక ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ తో, చల్వాయి 163 వ జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనాలను తనిఖీ నిర్వహించారు. కార్లు, ద్విచక్ర వాహనదారులకు, ప్రతి ఒక్కరు కారులో ప్రయాణం చేస్తున్న వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తలకు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంట ఉండాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా గోవిందరావుపేట మండల కేంద్రంలో, బస్టాండు, పసరచౌరస్తా, కిరాణం షాప్ లలో, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ, ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి, డ్రగ్స్ ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగు



తుందన్నారు . ఇవి మామూలు డాగ్స్ కాదు పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు.నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడంబి జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ ముఖ్య ఉద్దేశమని.డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు.గ్రామీణ ప్రాంత యువత ముత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పస్రా ఎస్. ఐ. ఏ. కమలాకర్ తెలిపినారు.

# పల్లెల్లో బోగభాగ్యాలు ఇందిర మ్మ ఇండ్లతోనే

**ఏ ప్రభుత్వ హయంలో పెద్దఎత్తున**
**ఇండ్లు నిర్మించలే**
**పేదలకు సొంతింటికళ నెరవేర బోతుంది,**
**రోడ్లనిర్మాణం,తొ ప్రజలకు ఇబ్బందుల్లేవు**
**పేదింటి కళ సాకారం కాబోతు న్న**
**ఇందిరమ్మ రాజ్యం,**

**మేడారం ప్రభాతవార్త జూన్ 12** పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అవుతున్నాయి. ఇక పేదలకు బోగభాగ్యా లు కలుగనున్నాయి, ప్రతీ గ్రామంలో అన్నివర్గాలప్రజలకు ఇండ్లను నీర్మిస్తున్నారు. ప్రజలు ఎన్నో ఎండ్లుగా సొంత ఇళ్లనిర్మించు కోవాలనే కా ఉండేది కటుట్టుకుందామనే లోగా కాంగ్రేసు ప్రభుత్వం వచ్చింది. శిశు పంచాయతీరాజ్ శాఖల మంత్రిసీతక్క ప్రత్యేకచొరవతొ ప్రతీగ్రామానికి ఇండ్లనిర్మాణాలను మంజూరిచేయించారు. ఈక్రమంలొ పేదలు కన్నకళలు నేరవేరనున్నాయి. మండలంలో ప్రీతిగ్రామంలొ ఇండ్లనిర్మాణం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. పేదలకు సొంతింటికళ సాకారం అవుతుందని అన్నారు. తాడ్వాయి మండలంలొ పేదలు ఎక్కువగా ఉన్నందున ఇక్కడ పెద్ద ఎత్తున ఇండ్లను మంజురి చేయించినట్లు తెలిపారు. ఇండ్లునిర్మాణంతొ ప్రజలందరు బోగబాగ్యాలు అనుభవిస్తారని తెలిపారు. ఇళ్లనిర్మాణం లేకచాలా ఏండ్లుగా వర్షాలకు తడుస్తూ, ఎండలకు ఎండుతూ ఇబ్బందులు పడ్డారన్నారు. ఇకనుంచి ప్రజలకు అలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. సీతక్క ఉండగా సమస్యలు రావని ప్రజలు ప్రశాంతంగా జీవించాలని తెలిపారు. అంతె కాకుండా మండలంలొ అన్నిగ్రామాలకు రోడ్లు నిర్మిస్తున్నట్లు



తెలిపారు వర్షాకాలంలొ ఇబ్బందిలేకుండా సి సిరోడ్లువేయిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు పెద్దవాల్లయితె ఉన్నత చదువులు, స్వయంఉపాది అవకాశాలు జాబ్ మేళలు ఏర్పాటుచేసి ప్రవేటురంగంలొ ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఏ ప్రభుత్వ హయాంలొ ఇన్నిసౌకర్యాలు కల్పించారని అడిగారు. అభివృద్ధి పనులు చేయిస్తుంటె ఓర్వలేక బురదచల్లటం ప్రజలు సహించరని తెలిపారు. కాంగ్రేసు ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలొ పేదొడి కష్టాలను ఆలకించి అభివృద్ధి చేస్తుందన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు మహిళలకు గ్రూపులకు వడ్డీలేని రుణాలను బ్యాంకుల ద్వారా మంజురిచేసింది. పెదమహిళలకు ఈడబ్బుతొ ఇళ్లలోని సమస్యలు తీర్చుకునేందుకు దోహదపడ తాయన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదుగుటకు ఎంతొ ఉపకరిస్తుంది, ఇంటియజమానిపై అదార పడకుండా ఆర్థిక సమస్య తీర్చుకుంటారన్నారు. ఈక్రమంలొ ఎన్నొకుటుంబాలు అభివృద్ధిలోకి వస్తాయి ప్రతిభవంతులుగా ఎదగవచ్చును, ఇంటిల్లి పాదిని చక్కదిద్దవచ్చున్నారు,మండలంలొ చాలాగ్రూపుల మహిళలు ఆర్థికంగా ఎదుగుటకు ప్రగతి సాదిస్తారన్నారు. గతంకంటె ఇప్పుడు మెరుగుదల వైపు అడుగులు వేస్తున్నారని పలుగ్రూపుల మహిళలు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. గ్రామాలలొ దళారుల బెడదనుంచి మహిళలు బయట పడినట్లయిందని ,శావుకార్ల వద్దకు వెల్లకుండా ఈవడ్డీలేని రుణాలతొ ఒశక్తిగా ఎదుగుటకు ఆస్కారం కలిగిందని మహిళలు తెలిపారన్నారు.

రోడ్లనిర్మాణంతొ మెరుగైన రవాణ,! మండలంలొ సి సిరోడ్లనిర్మాణంతొ మెరుగైన రవాణకలిగింది. అనివార్యంగా కమిటిచైర్మెన్ రేగకళ్యాణి అన్నారు. సీతక్కతొ పాటుగా మార్కెట్ కమిటిచైర్మెన్ మండలంలొ పర్యటించారు ఈసందర్భంగా మాట్లాడుతు ప్రతీగ్రామంలొ కాంగ్రేసుప్రభుత్వం రోడ్లను నిర్మించింది, ఇప్పుడు ప్రజలకు, రైతులకు, మహిళలకు, విద్యార్థులకు మెరుగైన రవాణా కలిగిందన్నారు ఎలాంటి ఇబ్బందు ల్లేకుండా వెల్లవచ్చన్నారు. గతంలొ ఉన్న సమస్యలను ఇప్పుడు అధిక మించారనితెలిపారు. గతంలొ రోడ్లనిర్మాణాలను ఏకాశాన పట్టించుకునే వారుకాదన్నారు. చీకటిపడినా నిర్భయంగా ఇండ్లకు చేరుకోవచ్చన్నారు. ప్రతిసమస్యను కాంగ్రేసు ప్రభుత్వం పరిస్కరిస్తుందని తెలిపారు మంత్రిసీతక్క ద ప్రజల వెన్నంటు ఉండిపనులు చేపిస్తు ప్రజలహృదయాల్లొ నిలిచారని తెలిపారు. రైతుల అభివృద్ధివైపుగా దృష్టిపెట్టి నష్టపోకుండా పటిష్టమైన పనులు చేపడతామన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన జడల మహేందర్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా శనివారం దశదిన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మరియు మాజీ రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గై అశోక్ రుద్రమదేవి, సీనియర్ నాయకులు వేములపల్లి బిక్షపతి, మాజీ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి,



ఆకుతోట చంద్రమోళి, కోగిల మహేష్, గరిగే రఘు, గ్రామ పార్టీ అధ్యక్షుడు సుధాకర్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, పూరంశెట్టి సంజీవ, నూనె శ్రీను, పసుల మొగిలి, సాదు రాజు, నామాల రమేష్, ఇండ్ల రవి, కల్లపు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

# బిసిలకు 42శాతం రిజర్వేషన్ పట్ల హర్షం

**దమ్మపేట, జూలై 12 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం పై బీసీ నాయకుడు కాసాని నాగప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే ఈ నిర్ణయాన్ని సమర్థంగా మద్దతిచ్చిన రాష్ట్ర మంత్రివర్గానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ వర్గాల జనాభా మేరకు ప్రాతినిధ్యం కల్పించాలన్న సంకల్పానికి ఇది బలమైన ఉదాహరణ అని, ఇది రాష్ట్రంలో బీసీల రాజకీయ హక్కుల స్థిరీకరణకు మార్గం వేస్తోందనీ, బీసీ యువతకు రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలను పెంచేలా ఈ నిర్ణయం పనిచేస్తుందని నాగప్రసాద్ పేర్కొన్నారు. ఇది కేవలం సంఖ్యల పరంగా కాకుండా, సామాజిక న్యాయం సాధించడంలో ఒక కీలక ఘట్టమని అన్నారు.

# రిలే నిరాహార దీక్షకు జనసేన పార్టీ మద్దతు

**దమ్మపేట రూరల్, జూలై 12 ప్రభాతవార్త :**



బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి వ్యతిరేకంగా బస్టాండ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షకు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ ఆధ్వర్యంలో జనసేన శ్రేణుల తో కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు ఎస్.కే రెహమాన్ మాట్లాడుతూ తక్షణమే అధికార పార్టీ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పందించి వెంటనే బంకు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీయాజమాన్యం స్పందించి అధికారికంగా బంకు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలన్నారు. గత 13 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఆర్టీసీ యాజమాన్యం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తుందన్నారు.ప్రజల సౌకర్యార్థం నిర్మించిన బస్టాండ్ ను యధావిధిగా కొనసాగించి బస్టాండ్ అభివృద్ధికి తోడ్పడు అందించాలని సత్తుపల్లి, పాల్వంచ, అశ్వారావుపేట బస్ సర్వీసులను ఏర్పాటు చేయాలని ప్రజాభిస్తాం మేరకు బంకు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బంకు నిర్మాణాన్ని నిలుపుదల చేయని పక్షంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతంగా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే గేటుతో ప్రజల ఇక్కట్లు

**- వాహనదారులకు విద్యార్థులకు తప్పని తిప్పలు**

**- ఫ్లై ఓవర్ ఏర్పాటు పరిష్కార మార్గం!**



**కారేపల్లి జూలై 12 ప్రభాతవార్త :**

కారేపల్లి మాదారం ప్రధాన రహదారి మార్గంలో కారేపల్లి సమీపంలో గల రైల్వే గేటు తరచుగా మూసివేసి ఉండటంతో వాహనదారులకు విద్యార్థులకు ప్రతినిత్యం ఇబ్బందికారంగా మారింది పాఠశాలలకు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఉదయం సమయంలో ఈ మార్గంలో వస్తే గేటు వేసి ఉండటం ఆలస్యంగా వెళుతుండడం నిత్య కృత్యంగా మారింది ఇకపోతే మాదారం ఖమ్మం మధ్య నడిచే బస్ సర్వీసులు గేటు వల్ల ఆలస్యంగా రాకపోకలు సాగిస్తూ ఉంటాయి డోర్నకల్ కొత్తగూడెం ప్రధాన రైల్వే మార్గం కావడంతో గూడ్స్ రైలు అధికంగా నడుస్తుండడంతోపాటు ప్యాసింజర్ ఎక్స్ప్రెస్ కూడా తిరుగుతూ ఉంటాయి ఇక రైల్వే నిబంధనల ప్రకారం సిగ్నల్ వ్యవస్థ కనుగుణంగా రైల్వే గేట్లు వెయ్యడం పరిపాటయింది ఈ మార్గం ద్వారానే ప్రతినిత్యం ఖమ్మం మహబూబాబాద్ పట్టణాలకు రైతులు తమ పండించిన పంటలను మార్కెట్కు తీసుకెళ్తూ ఉంటారు ప్రజా అవసరాలను రైల్వే శాఖ అధికారులు గుర్తించి రైల్వే గేటు సమస్య పరిష్కరించేందుకు ఫ్లై ఓవర్ నిర్మాణం ఒక్కటే మార్గంలో కనిపెడుతుంది ఇప్పటికైనా రైలు అధికారులు స్థానిక ప్రజల సమస్యలను గుర్తించి అండర్ బ్రిడ్జి లేక ఫ్లైఓవర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు

**- అభివృద్ధి సంక్షేమ ఫలాలు**

**- అభివృద్ధి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలి**

**- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**





**కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త :**

అర్హులైన వారందరికీ ఇంది రమ్మ ఇళ్ళను దశల వారీగా ఇవ్వడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనక య్య,తెలంగాణ రాష్ట్ర అగ్రిక ల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి,రామకృష్ణాపురం, జింకల బంజర,కెప్టెన్ బంజర, మద్దులపల్లి,ముచ్చర్ల గ్రామా ల్లో ఇందిరమ్మ ఇళ్లకు శనివారం శంకుస్థాపన చేశారు.అనంత రం వారు మాట్లాడుతూ లబ్ధి దారులు నిర్మాణ పనులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు.అదేవి ధంగా అర్హులకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించి ఆదుకోవడం జరుగుతుంద న్నారు.ఆరు గ్యారెంటీ లను అమలు చేసిన ఘనత ప్రజా పాలన ప్రభుత్వానికే దక్కు తుందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందు కు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణ యం తీసుకుందన్నారు.అభి వృద్ధి ప్రభుత్వానికి అన్నివర్గా ల ప్రజలు అండగా నిలవాలని కోరారు.ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డికి లబ్ధిదా రులు,గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగ తం పలికారు.అభిమానంతో వారిపై పూల వర్షం కురిపించా రు.మండల కాంగ్రెస్ నాయకు లు, కెప్టెన్ బంజర మాజీ సర్పం చ్ అరెం రవి,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరె డ్డి, కాంగ్రెస్ నాయకులు అజ్మీర రాందాస్,అజ్మీర లక్ష్మణ్,గుగు లోత్ రాందాస్, అజ్మీర అర్జున్, కొర్ర రాములు,బండి నరసింహా రావు,భూక్య సీతారాములు సారధ్యంలో ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించి శాలువాలు కప్పి సత్కరించా రు.బంజారా గిరిజన మహిళ లు,ఆదివాసి గిరిజన మహిళ లు సాంప్రదాయ వేషధారణతో మేళ్ల తాళాలు డప్పు వాయి ద్యాల మధ్య ఒకవైపు స్వాగ తం పలుకుతూనే మరోవైపు ఆనందోత్సవంతో నృత్యాలు చేసి సందడి చేశారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో జి.రవీందర్, ఎం పి ఓ పి.ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మండ ల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్య నారాయణ, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్ల య్య,బొడ్డు లక్ష్మీ నారాయణ, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు,దొడ్డిగర్ల సుందరం, మాజీ ఎంపీపీలు మాలోత్ సరిరామ్ నాయక్, జరపల లక్ష్మణ్ నాయక్, భానోత్ నరసింహ నాయక్, శీలం పుల్లయ్య,అజ్మీర శివ, రాయల లక్ష్మయ్య,అజ్మీర రవి,అజ్మీర భాస్కర్,భూక్య సుమన్ నాయక్, మాలోత్ బావ్ సింగ్, మాలోత్ ప్రేమ్ కుమార్,మాలోత్ రామచం దర్,భూక్య శ్రీరాములు, బోడ రాజేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు మంచి లాభదాయకం

**- డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్, ఉద్యాన పట్టు పరిశ్రమ డైరెక్టర్ ముత్యాలు**




**కామేపల్లి,జూలై 12 ప్రభాతవార్త:**



ఆయిల్ ఫామ్ తోటల సాగు లాభదాయకమని, ఎంతో మేలు చేస్తుందని, పంటలను ప్రోత్సహించే భాగంగా తెలంగాణ ప్రభుత్వం 80 సబ్సిడీతో మొక్కలను సరఫరా చేస్తుందని, సాగుకు సంబంధించి డ్రిప్ పరికరాలను రాయితీపై సరఫరా చేస్తుందని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,పట్టు ఉద్యాన పరిశ్రమ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలు,ఉద్యాన శాఖా ధికారి ఆకుల వేణు,జంగారెడ్డి గూడెం గూడెం కు చెందిన పామాయిలు సాగు ప్రముఖ రైతు గొర్రె శేఖర్ బాబు తెలిపా రు.కామేపల్లి మండలం పండి తాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యా దవ్ కు సంబందించిన వ్యవసా య భూమిలో "ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం " క్రింద ఆయిల్ ఫామ్ మొక్క లు నాటి కార్యక్రమాన్ని ప్రారం భించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనెల వాడకం విపరీతంగా ఉందని, దానిలో పామాయిలు ఎక్కువ గా వాడుతున్నారని, దేశంలో కోటి ఎకరాలలో పంటల సాగు అవసరమని, కానీ కేవలం 7 లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్ప టివరకు సాగు అవుతుందని, ఇంకా 93 లక్షల ఎకరాల్లో పం టలు పండించినా సరిపోదని, 70 శాతం నూనెలు ఇతర దేశా ల నుండి దిగుబతి చేసుకోవా ల్సిన అవసరం వచ్చిందని, మన తెలంగాణలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని,సంప్రదాయ పంటలు కాకుండా కూరగాయ లు పండ్లు మల్బరీ సాగు లాంటి పంటలను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహి స్తుందని, మన రాష్ట్రంలో 30 ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నా యని,ఎకరానికి సంవత్సరానికి రెండు లక్షల రూపాయల ఆ దాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఈ ప్రాంతం లో ఆయిల్ ఫామ్ సాగు అభి వృద్ధి చేయడానికి, రైతులకు ఏది లాభం అనుకుంటే, దానిని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికా రులు ఆకుల వేణు, ఏఓ బి. తారా దేవి,ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి,రైతులు తదితరులు పాల్గొన్నారు తెలిపారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించినట్లయితే వ్యాధులు దరిచేరవు

**- జిల్లా వ్యాధి నిరోధక టీకాల, లాజిస్టిక్ మేనేజర్ వెంకటరమణ**



**తల్లాడ, జులై 12, ప్రభాతవార్త:**

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వ్యాధి నిరోధక టీకాల నిల్వ కేంద్రాన్ని, మల్సూరు తండా గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని శనివారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల, లాజిస్టిక్ మేనేజర్ వెంకటరమణ పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో గర్భిణీ స్త్రీలకు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వేయించినట్లయితే వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చునని అన్నారు. ప్రస్తుతం పిల్లలకు 12 రకాల వ్యాధులు రాకుండా టీకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని తల్లిదండ్రులందరూ సకాలంలో పిల్లలకు ఇప్పించినట్లయితే పిల్లలలో క్షయ, పోలియో, డిఫ్తీరియా, కంఠ సర్పి, నీళ్ల విరోచనాలు ,హెపటైటిస్ తట్టు వ్యాధి మొదలగు వ్యాధులు రాకుండా అరికట్టవచ్చునని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం స్టాప్ డయేరియా కార్యక్రమం నడుస్తుందని ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో వచ్చే డయేరియా వ్యాధిని మన ఇంటి వద్ద లభించే నిమ్మరసం, మజ్జిగ, గంజి మొదలైన ద్రావణాలతో అరికట్టవచ్చునని, ఒకవేళ తగ్గకపోతే ఓఆర్ఎస్, జింకు మాత్రలను వేసుకొన్నట్లయితే పిల్లలలో డయేరియా వ్యాధి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు శిరీష, శ్రావణ సంధ్య, ఆశా కార్యకర్త సరోజినీ పాల్గొన్నారు.

# సూదా భద్రమ్మకు నాయకుల నివాళులు



**తల్లాడ, జులై 12, ప్రభాతవార్త**

ఇటీవల మృతిచెందిన తల్లాడ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన సూదా భద్రమ్మ దశదిన కార్యక్రమం శనివారం జరిగింది.ఈ కార్యక్రమా నికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీర మోహనరెడ్డి, కోసూరి వెంకట నరసింహారావు, ముప్వా మురళీధర్ రావు, జివిఆర్, శనక్కాయల సత్యనారాయణ, గోపిశెట్టి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# భూమికోసం భుక్తి కోసం ప్రజల కోసం పోరాడేది సిపిఐ...

**- మండల మహాసభలో సిపిఐ నేత సింగు**

*సత్తుపల్లి జూలై 12 ప్రభాతవార్త :*



భూమికోసం భుక్తి కోసం అణగారిన వర్గాల ప్రజల విముక్తి కోసం నాటి నుండి నేటి వరకు నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ మాత్ర మేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు అన్నారు. సిపిఐ సత్తుపల్లి రూరల్ మండలం మహాసభ దారా భీమయ్య మహాదేవ లక్ష్మి, కొరస వెంకటమ్మల, అధ్యక్షతన గంగారం గ్రామంలో శనివారం రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగ్ నరసింహారావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తయిందని నాటి నుండి నేటి వరకు సంపూర్ణ స్వతంత్ర కోసం దున్నేవాడికి భూమికోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించిన చరిత్ర సిపిఐ కి ఉందని ఆయన అన్నారు. ఆ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు యోధులు వీరమరణం పొందారని రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మగ్గం మొహిదీన్ లాంటి యోధులు చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య బంధగీలాంటి సామాన్యులను సైతం మహోన్నతులుగా తీర్చిది దిద్ది సాయుధ పోరాటం నిర్వహించిన పార్టీ సిపిఐ అని సింగ్ అన్నారు. ఆనాటి అమరవీరుల స్ఫూర్తితో నేడు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన



పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్యులు పేదల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. సిపిఐ కార్యవర్గ సభ్యులు మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతా దేవి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పాలకుల అవలంబిస్తున్న విధానాలు పేదల మరింత పేదలుగా మారుస్తున్నాయని ధనవంతులు కుబేర్లు అవుతున్నారని దేశంలో మోడీ ప్రభుత్వం నిర్వాకం వల్ల మణిపూర్లో మహిళలపై దాడులు చేయడం నగ్నంగా ఊరేగించడం లాంటి దుర్మార్గమైన చర్యలకు బిజెపి ఆర్ఎస్ఎస్ సంస్థలు పాల్పడుతున్నాయని ఆమె ఆరోపించారు. మహిళలను ఆట వస్తువుగా చూస్తూ వారి పట్ల చిన్నచూపు చూస్తున్నా రాణి, మహిళలు తమ హక్కుల కోసం చట్టాల అమలు కోసం ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు దండు ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తుందని సత్తుపల్లి ప్రాంతంలో కూడా అనేక పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేయాలనే వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తడికమల యోభూ, పట్టణ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, బి సుధాకర్, సత్తుపల్లి పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, సత్తుపల్లి టౌన్ కమిటీ సభ్యులు ఎర్రజ రాజశేఖర్, రామలక్ష్మి, మహాదేవ లక్ష్మి, దండు జగన్, తాటి వీరభద్రం, తెలగారపు రామారావు, నారాయణరావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు,

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు ఇల్లు...

**- రెండు వార్డులోని లబ్ధిదారుల కిఇళ్ల పట్టాలు ఇచ్చిన ఎమ్మెల్యే దంపతులు**

*సత్తుపల్లి జూలై 12 ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రజా రంజక పాలనలో పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చటం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం 16, 21, వార్డుల్లోని ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు పట్టాలను ఎమ్మెల్యే దంపతులు అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలు సొంత ఇంటి కల కోసం పదేళ్లుగా ఎదురుచూస్తూ ఆ కల నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో నెరవేరుతుందని వారన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇంకా అర్హులైన పేదలకు మునుముందు ఇల్లు ఇస్తామని ఎమ్మెల్యే దంపతులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో



సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, సారథి రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐఅధ్యక్షులు సందీప్ గౌడ్,, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

# సమాజ మార్పుకు వర్గ పోరాటాలే మార్గం

**- వ్యవసాయ సమాజ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ**

*పెనుబల్లి, జులై 12, ప్రభాతవార్త:*

సమాజ మార్పుకు వర్గ పోరాటాలే మార్గం అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలో లంకపల్లిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ మండల మహాసభ గాయం తిరుపతి రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ సమాజం మారాలంటే, వర్గ పోరాటాల ద్వారానే సాధ్యం అవుతుందని, అందుకే వర్గ పోరాటాల మార్గాన్ని వ్యవసాయ కూలీలు, పోడు సాగుదారులు, కార్యకర్తలు, నాయకులు ఎంచుకోవాలని అన్నారు. దేశంలో జనతా ప్రజాస్వామ్య విప్లవాన్ని నిర్మించాలని, దానికి వ్యవసాయ కార్మికులు ఇరుసుగా పని చేయాలని, కార్మికుల నాయకత్వం వహించాలని ఆయన అన్నారు. దీనికోసం కలిసి వచ్చే



మిత్రులందరికీ కలుపుకొని వర్గ పోరాటం చేయాలని అని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ మండల మహాసభలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా గాయం తిరుపతిరావు, కార్యదర్శిగా చెమట విశ్వనాథం ను మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షులుగా తడికమళ్ళ చిరంజీవి, సహాయ కార్యదర్శిగా రాజనేని మంగమ్మ, సవలం విజయ్ కుమారి, కుంజా రాములు, ఆదినారాయణ, జొన్నలగడ్డ రమణయ్య, సరసమ్మ, బుచ్చయ్య, చిలక రమణ, గుండెబోయిన చంద్రయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా సురేందర్ మనియార్ పెళ్లి రోజు వేడుకలు

*కారేపల్లి జూలై 12 ప్రభాతవార్త:*



స్థానిక వాణిజ్య వ్యాపార వేత్త ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లా వాణిజ్య ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్ పెళ్లి రోజు వేడుకలు శనివారం స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీను, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, రామ్మూర్తి నాయక్, మైనారిటీ సెల్ నాయకులు తాజుద్దీన్, టౌన్ ప్రెసిడెంట్ పొలగని శ్రీను, మైనారిటీ నాయకులు హనీఫ్, మజీద్ పాషా, ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోనీ, అదెర్ల రాములు, తోగర శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో ఎండుతున్న పంట పొలాలు


**- ఆందోళనలో రైతులు**

*కల్లూరు, జులై 12, ప్రభాతవార్త:*



కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో సాధారణ వర్షాలకు వరి 19,000 ఎకరాలలో, పత్తి తో పాటు ఇతర పంట లు 9000 ఎకరాలలో పంటలను సుమారుగా 10,000 రూపాయలతో పంటలను ఇప్పటికే వరకే ఖర్చు పెట్టి కొనసాగిస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల వలన మండలంలో పుల్లయ్య బంజర, కిష్టయ్య బంజర, లోకవరం, కల్లూరు, చెన్నూరు, పెద్ద కోరుకొండి, ఎర్రబోయినపల్లి, ముచ్చవరం, పాయపూరు తదితర గ్రామాలలో వరి పంట కు నేల నెర్రలు భారీ వెక్కిరిస్తున్నాయి. ఆయా గ్రామాలలో సాగర్ ఆయకట్టు నేలబావులు, చెరువుల పరిధిలో కొందరు సాగు చేస్తున్నారు. మరికొందరు సాగర్ నీటి కోసం ఎదురు చూస్తున్నారు. దీంతో 11 వేల మంది రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో సీతారామ ప్రాజెక్టు, సాగర్ నీటిని వదిలి పంటలను రక్షించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనిపై సాగర్ అధికారులు పర్యవేక్షించి నీటిని అందించాలని కోరుతున్నారు.

# విద్యుత్ తీగలకు అడ్డు తగులుతున్నకొమ్మలు తొలగించండి



*కల్లూరు, జులై 12, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చంద్రుపట్ల లోని హరిజనవాడలో కొండగూడెం బజారులో విద్యుత్ మోటార్ వద్ద చెట్లు పెరిగి విద్యుత్ తీగలకు కొమ్మలు తగలడంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించాలని చంద్రుపట్ల గ్రామస్తులు వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు మొరపెట్టుకుంటున్నారు.

# బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**- యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసా శ్రీకాంత్**




*కల్లూరు, జులై 12, ప్రభాతవార్త:*

బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కల్లూరు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసా శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలో అయినా, ఇప్పుడు, ఎప్పుడు కూడా బీసీలకు న్యాయం చేసే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా పదవులను ఇవ్వడంలోనైనా, సంక్షేమం విషయంలోనైనా బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శం అని కొనియాడారు. బీసీ కులాలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రివర్గానికి శాసనసభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పరిపాలన సౌలభ్యం కోసం బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి.!

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి వినతి పత్రం అందజేసిన అఖిలపక్ష నాయకులు.!**

తిరుమలాయపాలెం, జూలై 12(ప్రభాతవార్త) :









20 గ్రామాలకు పరిపాలన సౌలభ్యం కోసం బచ్చోడు గ్రామం సెంటర్ గా ఉన్నందున బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కు శనివారం తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. గత పది సంవత్సరాలగా ప్రతిపక్ష నాయకులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ఎంపీలకు, కలెక్టర్లకు, ప్రభుత్వ అధికారులకు ఎన్నో మార్లు బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రం చేయాలని వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఫలితం లేకుండా పోయినదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలో కూడా చిన్న మండలాలు, చిన్న జిల్లాలు ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం అందుబాటులో ఉండాలని కొత్త మండలాలు చేసినప్పటికీ, బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రం చేయడానికి పాలకులు సవతి తల్లి ప్రేమ చూపిచ్చటం బాధాకరంగా ఉందని అఖిలపక్ష నాయకులు ఆవేదన చెందారు. 20 గ్రామాలకు కూడలిగా ఉన్న బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా చట్టసభల్లో మీ గొంతుక ద్వారా వినిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మిడి హనుమంతరావు, రేపాకుల శివలింగం, సోమనపల్లి వెంకటేశ్వర్లు, అంగిరేకుల నరసయ్య, గొర్రెపాటి రమేష్, గుజ్జ రామకృష్ణ, బత్తుల రాధాకృష్ణ, దంతాల బాలరాజు, తాటికొండ అనంత చారి, గొర్రెపాటి వీరస్వామి, దీకొండ అరయ్యా, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ శాంతిభద్రతల పర్యవేక్షణ అధికారి ప్రసాద్ రావు

తిరుమలాయపాలెం, జూలై 12 (ప్రభాతవార్త) :








తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ను డీపీపీ, శాంతి భద్రతల పర్యవేక్షణ అధికారి ప్రసాదరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం మధ్యాహ్నం పోలీస్ శాంతి భద్రతల పర్యవేక్షణ అధికారి ప్రసాద్ రావు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించి కేసులు వివరాలను ఎస్ఐ జగదీష్ ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో జరిగిన వివిధ నేరాల గురించి తెలుసుకొని ఎప్పటికప్పుడు దోషులకు శిక్ష పడినందుకు కోర్టుకి అన్ని రికార్డులు నిర్ణయిత సమయాల్లో అందించాలని నేరస్తులకు శిక్ష పడితేనే పోలీసులకు గుర్తింపు వస్తుందని ఆయన తెలిపారు. మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు వివిధ కేసుల్లో ఉన్న వారిని గుర్తించి వారి నేర చరిత్రను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆయన తెలిపారు. నేరచరిత్ర ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపించే వారి వివరాలు కోర్టులో పలు సెక్షుల కింద నమోదైన ప్రజాప్రతినిధుల వివరాలు పొందుపరచాలని తెలిపారు. కొందరు ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో పోటీ చేసిన తర్వాత వారికి గతంలో కేసు నమోదైన వారికి శిక్ష పడితే ప్రజాప్రతినిధులుగా గుర్తిస్తారని ముందుగానే నేర చరిత్రను ఉన్నవారిని గుర్తిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన తెలిపారు. పాత కేసుల వివరాలు రికార్డులు పరిశీలించారు. ఈ సమయంలో ఎస్సై జగదీష్, అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాల సాధనకై ప్రతి కార్యకర్త పాటుపడాలి

**- మాస్ లైన్ డివిజన్ కమిటీ సభ్యులు తేజ నాయక్**

**- పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం**

కారేపల్లి జూలై 12 ప్రభాతవార్త :



ప్రజా సమస్యల పరిష్కారం కై నిరంతరం పోరాడి అమరులైన నేతల ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యులు గుగులోతు తేజ నాయక్ అన్నారు. మండల పరిధిలోని పోలంపల్లి. నాగయ్య గుంపు. పేరుపల్లి. జమాలపల్లి. మల్లన్న గూడెం. గుంపెల్ల గూడెం మాదారం. గోవింద తండ. టేకులగూడెం. గాదపాడు మాణిక్కారం శనివారం గోడ పత్రికలను ఆవిష్కరించి న్యూ డెమోక్రసీ నేతలు ప్రచారం చేశారు .అంటించారు. ఈ సందర్భంగా తేజ నాయక్ మాట్లాడుతూ జూలై 16 న రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సందర్భంగా ఇల్లందు పట్టణంలో స్మారక స్థూపాల ఆవిష్కరణ సభ నిర్వహిస్తున్నామని ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విప్లవోద్యమంలో నిస్వార్థంగా ప్రజల కోసం ప్రాణాలర్పించిన ఎల్లన్న,రాయల చంద్రశేఖర్, గండి యాదన్న ల విప్లవ పోరాట స్ఫూర్తిని ఇల్లెందు ప్రాంత ప్రజలు సింగరేణి మండలవాసులు అండగా నిలిచారని వారి ఆశయాలను కొనసాగిస్తాం అన్నారు. ప్రజా అభివృద్ధి కోసం ఆనాడు సాయుధ మార్గాన్ని ఎంచుకొని పీడిత ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. నోరులేని ఆదివాసీలు, దళితులు ఇతర పేద వర్గాలు దోపిడికి గురవుతుంటే వారికి ప్రశ్నించడం నేర్పించినట్లు తెలిపారు. భూమిలేని పేదలకు భూమి పంచి ఇవ్వడంతో పాటు. కూలి రేట్లు, తునికాకు రేట్లు, అధిక ధరల నియంత్రణ కోసం పోరాడారని కొనియాడారు. వడ్డీ నాగుల వ్యాపారస్తుల నడ్డి విరిచారు. ఊళ్ళల్లో బడులను పెట్టించారు. దోపిడీ దౌర్జన్యాలను ఎదిరించి పోరాడిన ఆనాటి ప్రభుత్వం ఎల్లన్నను ఎన్కౌంటర్ పేరుతో హత్య చేశారని ఆరోపించారు. అమరుల ఆశయాల వెలుగులో నేటితరం ప్రయాణించి నేటి పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజా ఉద్యమాల కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలోటి యు సి ఐ సంయుక్త మండల కార్యదర్శి ధారావత్ సక్రు నాయక్. పంచాయతీ కార్మిక సంఘం సభ్యుడు హరిదాస్. గుగ్గులోతు లక్ష్మణ్. అఖిల భారత ఐక్యరైతుసంఘం. పూలకాని సత్తిరెడ్డి. అఖిలభారత ఐక్య వ్యవసాయ కార్మిక సంఘం సింగరేణి మండలం నాయకుడు. ఎన్ని తప్పులు కొట్టిందు దాంట్లో తాటి పాపారావు కురసం వెంకటేశ్వర్లు వీరన్న తదితరులు పాల్గొన్నారు




## మానవ మనుగడ ఉన్నంతవరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుంది

**- సాయుధ తెలంగాణ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం**

**- 100 ఎకరాల దొరల ఆధీనంలో ఉన్న భూమిని పంచిన ఘనత కమ్యూనిస్టులది**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు**

తిరుమలాయపాలెం, జూలై 12 (ప్రభాతవార్త):



ఈ సృష్టిలో మానవ మనుగడ ఉన్నంతవరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుందని కమ్యూనిజానికి అంతం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు అన్నారు. సుమారు వంద సంవత్సరాల క్రితం ఉత్తరప్రదేశ్ లోని కాన్ పూర్ లో 1924లో పురుడు పోసుకున్న కమ్యూనిజం వంద సంవత్సరాలు గడుస్తున్న సజీవంగా పేద ప్రజల తరఫున పోరాడుతూ పాలకు ప్రభుత్వాలను కనువిప్పు కలిగిస్తూ ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో జరిగిన సిపిఐ పార్టీ తిరుమలాయపాలెం మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మొదట పార్టీ జెండాను ఆవిష్కరించి, సీనియర్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు సాయుధ తెలంగాణ పోరాట యోధులు చావా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జరిగిన మండల మహాసభలో సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దంతాల బాలరాజు అధ్యక్షతనలో ఆయన మాట్లాడుతూ.. ఈ సృష్టిలో మానవ మనుగడ ఉన్నంతవరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుందని, కమ్యూనిజానికి అంతం లేదని ప్రపంచ దేశాలలో వందల సంవత్సరాలు సజీవంగా ఉన్న పార్టీ కమ్యూనిజం అని, కమ్యూనిజం భావాలు కలిగిన వ్యక్తి తుది శ్వాస వరకు కమ్యూనిజం కోసం పోరాడుతాడని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, ప్రశ్నించే గొంతుక కమ్యూనిజం అని ఆయన తెలిపారు. బూర్జువ పార్టీలు ఎంత తొందరగా పుట్టుకొస్తాయో అంతే విధంగా అంతరించిపోతాయని భారత దేశంలో ఎన్నో పార్టీలు పుట్టుకొచ్చిన అన్ని పార్టీలు అంతరించి పోయిన నిలకడగా ఉంది మాత్రం కమ్యూనిజం అని అన్నారు. ఈ ప్రాంతంలో కొక్కిరేణి గ్రామానికి చెందిన చావా వెంకటేశ్వరరావు సాయుధ తెలంగాణ పోరాటంలో విరోచితంగా పోరాడి పేద ప్రజల పక్షాన నిలబడి దొరలాధీనంలో ఉన్న వందల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత ఆయనకు ఉంటుందని, పేద ప్రజల ఆశయ సాధన కోసం ఆయన ఎంతో కృషి చేశారని, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆయన ఎంతో పోరాడి దున్నేవాడికి భూమి కావాలని పోరాడి తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన వ్యక్తి అని ఆయన అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తిరుమలాయపాలెం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన కమిటీ 30 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శిగా చీమ రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్య మహమ్మద్ మోలానా, జిల్లా కమిటీ సమితి సభ్యులు దండి సురేష్, పగిళ్ల వీరభద్రం, దంతాల బాలరాజు, బత్తుల రాధాకృష్ణ, చావా వెంకట్రావు, సోమనపల్లి కమలమ్మ, చీమ రామకృష్ణ, మల్లేపల్లి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి వరదలపై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి...

**- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త: గోదావరి నదిలో వరద ప్రవాహం పెరిగే అవకాశం నేపథ్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో శని వారం జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరదల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వరద ముప్పు ఉన్న లోతట్టు గ్రామాల జనాభాను ముందుగానే గుర్తించి, తాత్కాలిక నివాస శిబిరాల ఏర్పాటు, తాగునీటి సరఫరా, వైద్య సేవలు, శుభ్రత, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల ప్రాణాలకు ఏమాత్రం హానీ కలగకుండా ఉండేందుకు అన్నివిధాలుగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాల సహాయాన్ని కోరాలని అధికారులను ఆదేశించారు. పశువుల రక్షణ, పశువులకు అవసరమైన మేత, మందుల లభ్యతను సైతం ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తిస్తుందని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాలను పరిశీలన చేయాలన్నారు. ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలను వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిపాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో గర్భిణీ మహిళలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీప ఆసుపత్రిలో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, 108 అంబులెన్స్లు అందుబాటులో ఉంచాలని, ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యంపై సిబ్బందికి శిక్షణ నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా భారీ గేడింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రణాళికలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, లోకల్ బాడీస్ అదన కలెక్టర్ విద్యా చందన, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ఎస్ ఇ శ్రీనివాస్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ మహేందర్, ఆర్ అండ్ బి ఈ ఈ రమణారావు, డిఎంహెచ్వో జయలక్ష్మీ, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ ఓ ఎస్ డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీ ఎదుట మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు దళ సభ్యులు లొంగుబాటు

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**




కొత్తగూడెం క్రైం, జూలై 12 - ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 81,141, 151 సీఆర్పీఎఫ్ బెటాలియన్ల, 204 కోబ్రా అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న "ఆపరేషన్ చేయూతే" కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయల గురించి తెలుసుకుని ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ వివరాలను వెల్లడించారు. నక్సలిజాన్ని విడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలో పనిచేస్తున్న (06) మంది నిషేదిత మావోయిస్టు పార్టీ సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ సంవత్సరం జనవరి 2025 నుండి ఇప్పటివరకు వీరితో కలిపి 300మంది మావోయిస్టు దళ సభ్యులు వివిధ హోదాలలో జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందడం జరిగినది. క్షీణదశలో ఉన్న మావోయిస్టు పార్టీ భవిష్యత్తును చూసి, క్రిందిస్థాయి క్యాడర్లపై స్థాయి క్యాడర్ల ఆదేశాలను వ్యతిరేకించి, రహస్య ఉద్యమ జీవితం నుండి బయటకు వచ్చి తమ తమ గ్రామాలకు వెళ్లి కుటుంటాలతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గ ు డ ు ఎ ా ల ని కో ర ు కు ం టు న్నా రు. అందులో భాగంగానే ఈ సంవత్సరం ఇప్పటివరకు 300 మంది సాయుధ దళ సభ్యులు కేవలం ఒక్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే జనజీవన స్రవంతిలో కలిసి తమ కుటుంబాలతో శాంతియుత జీవనం గడుపుతున్నారు. అడవుల్లో ఉన్న ఆదివాసి గ్రామాల ప్రజలు మావోయిస్టు పార్టీకి సహకరించకపోవడం వలన చివరికి ఆహార పదార్థాలు కూడా లభించకపోవడంతో అన్ని స్థాయిల్లో ఉన్న క్యాడర్ల ఆరోగ్యం క్షీణించిందని, ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతంకు నడిచి వెళ్లే శక్తి కూడా లేదని తెలుస్తుంది. 90 శాతం పైగా క్యాడర్లు నిరుపేద ఆదివాసీలు, తమ కుటుంబ అభివృద్ధి ముఖ్యమని తలచి పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారు. ఇది చాలా శుభపరిణామం. దళాలలో పనిచేస్తున్న మిగతా క్యాడర్లందరూ పార్టీని వీడి జనజీవన స్రవంతిలో కలవండి. "పోరు వద్దు ఊరు ముద్దు" అనే నినాదాన్ని నమ్మి వచ్చి ఇప్పటివరకు ఈ సంవత్సరం 2025లో, జనజీవన స్రవంతిలో కలిసిన వివిధ స్థాయిలలో గల 300 మంది సాయుధ దళసభ్యులకు సుమారుగా (58) లక్షల రూపాయలు క్షణ సహాయంగా అందించడమైనది. మిగతా నగదును వారి ర్యాంకుల వారిగా, ఆధార్ కార్డులు మరియు బ్యాంక్ అకౌంట్స్ వచ్చిన తర్వాత వారి యొక్క బ్యాంకు ఖాతాలలో చెక్కుల రూపంలో జమ చేయబడును. ఈ రోజు లొంగిపోయిన 6 మంది మావోయిస్టు దళసభ్యులకు తక్షణ సహాయంగా ప్రతి ఒక్కరికి 25 వేల రూపాయల చొప్పున మొత్తం 1,50,000 రూపాయల నగదును ఇవ్వడం జరుగుతుంది. తదుపరి వారి ర్యాంకుల వారిగా మిగతా నగదును, ఆధార్ కార్డులు మరియు బ్యాంక్ అకౌంట్స్ వచ్చిన తర్వాత వారి ట్యాంకు ఖాతాలలో మొత్తం 10,75,000 చెక్కుల రూపంలో చేయబడును. తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం పట్ల ఎంతో సానుకూలంగా స్పందిస్తుంది. పోలీసు శాఖ కూడా తన వంతు కృషి చేస్తుంది. కర్రెగుట్టలలో గల అటవీ సంపదను రక్షించడానికి ఆ సంపదను ఆదివాసీలు స్వేచ్ఛగా ఉపయోగించుకోవడానికి కావలసిన పోలీసు క్యాంపులను కేంద్ర బలగాలు ఏర్పాటు చేయబోతున్నాయి. ఆదివాసీ ప్రజలకు విజ్ఞప్తి, మీరు నమ్మకంతోనే లేదా భయంతోనో మావోయిస్టు పార్టీకి ఎంత సహకరించినా మీ ఆదివాసీ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవు. కేవలం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుంది. అభివృద్ధితో కూడిన ప్రజల శాంతియుత జీవనం మా పోలీసుల నివాదం అన్నారు. లొంగిపోయిన వారిలో పూనెం లాలు అలియాస్ రాకేష్, మడివి నందు, మడకం దేవా అలియాస్ దీపక్, ఓయం భీమా అలియాస్ సుశీల, ముచాకి దేవా అలియాస్ అస్మాన్, మడవి మూయే లు ఉన్నారు.



# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

**- అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే లక్ష్యం**

**- ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు**

**- చెక్కుల పంపిణీలో ఎంపీ రేణుకా చౌదరి**

కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రంలోని శనివారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి రేణుక చౌదరి హాజరై య్యారు. నియోజకవర్గ పరిధిలోని 151మంది లబ్దిదారులకు చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 46.72లక్షల విలువ చేసే చుక్కులను అదేవిదంగా 167 మంది కల్యాణ లక్ష్మిషాదిముబారక్ పథకంలో మంజూరైన రూ.1కోటి 67. లక్షల విలువైన చెక్కులను శనివారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరి, కూనంనేని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని కొందరు పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అభివృద్ధికి కేరాఫ్ గా కాంగ్రెస్ నిలుస్తుందని పేర్కొన్నారు. భద్రాద్రి జిల్లా అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. గతంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు కొరకు తాను తీవ్రస్థాయిలో కృషి చేసినట్లుగా తెలిపారు. ఎలాగైనా భద్రాద్రి జిల్లాకు ఎయిర్పోర్ట్ వచ్చే విధంగా పోరాటం చేస్తానని చెప్పారు. ఆంధ్రలో నాలుగు కేంద్ర సైనిక్ పాఠశాలలు ఉన్నాయని తెలంగాణలో కూడా కేంద్ర సైనిక్ పాఠశాలలు ఏర్పాటు జరిగే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తానని తెలిపారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తారని తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేసి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందించడం హర్షణీయమని, పేద కుటుంబాలకు ఈ పథకాలు భరోసా కల్పిస్తున్నాయన్నారు. జిల్లాకు ఎయిర్ పోర్టు తీసుకువచ్చేందుకు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్తీ అభా జన్ భాగీదారి ప్రచారంలో భాగంగా భారీ సికిల్ సెల్ స్క్రీనింగ్...



కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త: జిల్లాలో ధర్తీ అభా జన్ భాగీదారి ప్రచారంలో భాగంగా, గడచిన వారం రోజులుగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సికిల్ సెల్ స్క్రీనింగ్ డ్రైవ్ నిర్వహించబడింది అని జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో 15,055 మంది ఆశ్రమ, గిరిజన సంక్షేమ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి సంతృప్తికరంగా ఫలితాలను అందించాయన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, పిఒ ఐటిడిఎ రాహుల్, ఎన్‌సిడి ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ మధువరన్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడిందని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా 429 మంది క్యారియర్లు, 47 మంది సికిల్ సెల్ రోగులను గుర్తించగా, వారికి తగిన కౌన్సెలింగ్ మరియు వైద్యసహాయం అందించనున్నారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా సికిల్ సెల్ ఐడి రిజిస్టర్ నిర్వహించేందుకు హెడ్‌మాస్టర్లకు సూచనలు చేశారు. రాబోయే వారం నుండి ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో గిరిజన విద్యార్థులను కూడా ఇదే నమూనాలో పరీక్షించనున్నారు. గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా కనిపించే సికిల్ సెల్ వ్యాధి నిర్మూలనలో ఇలాంటి క్యాంపుల నిర్వహణ ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు.